RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com


ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 224 శనివారం, డిసెంబర్ 27 2025, పేజీలు - 8 వెల : 3/-




# జెన్ జీ పై నాకు గొప్ప నమ్మకముంది

## - మీరు దేశాభివ ృద్ధికి క ృషి చేయాలి : ప్రధాని మోదీ

**న్యూ ఢిల్లీ :**జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా వికసిత్? భారత్? లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. యువతకు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. శుక్రవారం 'వీర్? బాల్ దివస్' సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు యువతను ప్రోత్సహించారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోదీ యువతకు సలహా ఇచ్చారు."మీరు అందరూ జెన్?-జీ, జెన్?-ఆల్ఫా తరంవారు. మీ తరం భారత్?ను అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యం వైపు తీసుకువెళ్తుంది. నేను జెన్?-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నాను. వారిని అర్థం చేసుకుంటున్నాను. మీకు నాకు గొప్ప నమ్మకం ఉంది. ఎవరు చిన్నవారు, ఎవరు పెద్దవారు అనేది వయస్సు నిర్ణయించదు. మీరు చేసే పనులు, సాధించే విజయాల ఆధారంగా గొప్పవారు అవుతారు. మీరు వయస్సులో చిన్నవారు అయినప్పటికీ, ఇతరులు మీ నుంచి స్ఫూర్తి పొందేలా



మీరు పని చేయగలరు."- ప్రధాని నరేంద్ర మోదీషార్ట్? టెర్మ్ పాపులారిటీ కోసం చూడకండి!స్వల్పకాలిక ప్రజాదరణ (పాపులారిటీ) వల్ల యువత పరధ్యానానికి గురికావద్దని ప్రధాని మోదీ సలహా ఇచ్చారు. దేశ నిర్మాణానికి సహకరించిన మహానుభావుల నుంచి, గొప్ప వ్యక్తుల నుంచి ఆదర్శాలను, మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు. తమ విజయాన్ని తమకే పరిమితం చేసుకోకుండా, దేశ విజయంగా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.ఎన్?డీఏ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలను చేపట్టి దేశంలోని నిరాశ, నిస్పృహాయత వాతావరణాన్ని రూపుమాపిందని, ఇప్పుడు యువతకు ప్రతి రంగంలో పురోగతి సాధించడానికి అవకాశం ఏర్పడిందని మోదీ అన్నారు."గతంలో యువత కలలు కనడానికి కూడా భయపడేవారు. ఎందుకంటే పాత వ్యవస్థలు మంచి ది ఏదీ జరగదనే వాతావరణాన్ని సృష్టించాయి. అప్పట్లో ప్రతి చోట నిరాశ, నిస్పృహాయత నెలకొని ఉండేది. కష్టపడి పనిచేయడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రజలు ఆలోచించారు. కానీ నేడు పరిస్థితి మారింది. నేడు మన దేశం ప్రతిభను వెతికి పట్టుకుని, వారికి సరైన వేదికను అంది స్తోంది. 140 కోట్ల దేశ ప్రజల బలం వారి కలల వెనుక ఉంది."

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి



**తిరుపతి :** తిరుపతిలో జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలకు విదేశీ సూపర్ హీరోల కంటే మన పురాణాల్లోని గొప్ప వీరుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. స్పైడర్మ్యాన్, బ్యాట్మ్యాన్, ఐరన్మ్యాన్ వంటి పాత్రల కంటే మన హనుమంతుడు, అర్జునుడు వంటి వారు ఎంతో గొప్పవారని ఆయన గుర్తు చేశారు. శ్రీరాముడి వంటి ఉత్తమ పురుషుడు లోకంలోనే లేరని, రామరాజ్యం గురించి నేటి పిల్లలకు వివరించడం మన బాధ్యత అని ఆయన అన్నారు.గతంలో ప్రజలు పురాణాలను మర్చిపోతున్న తరుణంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు () గారు పౌరాణిక చిత్రాల ద్వారా మన సంస్కృతిని మళ్ళీ ప్రజలకు దగ్గర చేశారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ విలువలను కాపాడారని ప్రశంసించారు. అలాగే, దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.2047 నాటికి విశ్వగురువుగా భారత్భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు నాయుడు ఎంతో ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థిరమైన ప్రగతిని సాధిస్తోందని, 2038 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ప్రపంచ శక్తిగా మన దేశం ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను హైదరాబాద్లో ఐటీని ప్రోత్సహించడం వల్ల నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు అత్యధిక జీతాలు పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, విశాఖలో గూగుల్ పెట్టుబడులు, తిరుపతిలో స్పేస్ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రాన్ని టెక్నాలజీ కేంద్రంగా మారుస్తున్నట్లు వివరించారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ బహిరంగ సభలు!

**హైదరాబాద్ :**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో తదుపరి కార్యాచరణపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మాజీ మంత్రులతో కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో విస్త ృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీశ్రావు, మధుసూదనా చారి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్రెడ్డి, నిరంజన్రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్?లు పాల్గొన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై : పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై ప్రజల్లో అవగాహన పెంచేలా గ్రామస్థాయి నుంచి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలన్న అంశంపై నేతలు చర్చించారు. అలాగే బహిరంగ సభల నిర్వహణ, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ భేటీలో లోతైన చర్చ జరిగినట్లు సమాచారం. ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వైఖరిపై పోరాటాన్ని మరింత ఉధ ృతం చేయాలన్న దిశగా కేసీఆర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్? ఫైర్ : కాగా ఇటీవల జరిగిన బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్? నిప్పులు చెరిగారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైన చర్చించినట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని మీడియా సమావేశంలో కేసీఆర్ అన్నారు.పాలమూరు జిల్లాలో క ృష్ణా?నది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్ వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లుగా కేసీఆర్ తెలిపారు. రాష్ట్రాల మధ్య



వివాదాలే పరిష్కరిస్తామని ట్రైబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్? బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని ఇటీవల సమావేశంలో కేసీఆర్ పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ వివరించారు. 1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ఆయన ధ్వజమెత్తారు.మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి : పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్? అధినేత కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లుగా వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని ఆయన అన్నారు. ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న కేసీఆర్?, మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని అన్నారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ఆయన ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర?యం తీసుకున్నట్లు కేసీఆర్ ఇటీవల తెలిపారు.

# చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు



**హైదరాబాద్/ అమరావతి, డిసెంబర్ 26:** వాతావరణంలో మార్పుల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. తెల్లవారుజాము నుంచి మంచు దుప్పటి కప్పేసినట్లుగా ఉంటుంది. రాత్రి వేళల్లో గత రెండు వారాలుగా ఉషో?గ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లాలంటే జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంటి పిల్లల నుంచి వ ృద్ధుల వరకు అందరు దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. ఉదయం వాకింగ్ చేసే వాళ్లు సైతం చలి కారణంగా ఇంటికే పరిమితమవుతున్నారు. చిరు వ్యాపారులతోపాటు కూరగాయల విక్రేతలు సైతం ఉదయం వేళ చలి తీవ్రత చూసి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. రహదారులు సైతం జన సంచారం లేకుండా నిర్మానుష్యంగా మారుతున్నాయి.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండించిన భారత్



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ స్పందించింది. ఇటీవల హిందూ యువకుడి హత్యను ఖండిస్తుస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. బంగ్లాదేశ్లో మైనార్టీలపై దాడులు తీవ్ర ఆందోళనకరమని పేర్కొంది. బంగ్లాదేశ్లో నిష్పాక్షికంగా ఎన్నికలు జరగాలని ఆకాంక్షించింది.బంగ్లాదేశ్లో హిందువులు, క్రిస్టియన్లు, బౌద్ధులుసహా మైనార్టీలపై ముష్కర మూకలు కొంతకాలంగా జరుపుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల మైమేన్సింగ్ ప్రాంతంలో హిందువు యువకుడి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. నేరం చేసిన వ్యక్తులను శిక్షిస్తారని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ ఆక్రమణలుసహా 2900కుపైగా హింసాత్మక ఘటనలు మైనార్టీలపై జరిగాయి. ఈ ఘటనలను మీడియా కథనాలుగా, రాజకీయ హింస అని తోసిపుచ్చలేం"

# రేవంత్ రెడ్డిని భీమవరం బుల్లోడు అనాలా

**హైదరాబాద్, డిసెంబర్ 26:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, ప్రియాంక గాంధీ మీద ఒట్టు పెట్టి హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎగవేశారని మండిపడ్డారు. నెలకు రూ.2, 500



ఇవ్వడానికి ముఖం లేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు.సీఎం పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. మాట్లాడుతున్నారని విమర్శించారు. రోడ్లపై పెయింట్ వేసుకునే రేవంత్ రెడ్డి పెద్ద స్థాయికి వస్తే మంచిదే.. కానీ మంచి పనులతో రావాలని సూచించారు. పేమెంట్ కోటాలో సీఎం అయ్యి.. ఇప్పుడు కూడా నెలనెలా న్యూఢిల్లీకి సంచులు పంపుతున్నారని ఆరోపించారు. రోజూ తిట్ల పురాణం తప్ప ఇంకోటి లేదంటూ సీఎం రేవంత్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఏం భాష? అంటూ ప్రశ్నించారు.హైదరాబాద్ గల్లీల్లో తిరిగిన తాను సైతం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషులో బూతులు తిట్టగలనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని జాగ్రత్తగా చూసుకోవాలంటూ ఆయన భార్య గీతమ్మకు సూచించారు. ఏనుగు లాంటి కేసీఆర్ను తిడుతున్నారు.. చావు కోరుకుంటున్నారన్నారు. కోటి మంది మహిళలకు జనవరి ఒకటి నుంచి నెలకు రూ. 2,500 ఇస్తామని శపథం చేయాలంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లు తులం బంగారం ఇస్తామని శపథం చేయాలన్నారు.బీఆర్ఎస్కు అండగా నిలుస్తున్న హైదరాబాద్ వాసులకు పాదాభివందనం చేసినా తప్పులేదని పేర్కొన్నారు. నిజమైన మార్పు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రారంభమైందని సంతోషం వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి కొడుకు భూములు కబ్జా చేస్తుంటే కేసు పెట్టిన పోలీసు అధికారిని లూప్ లైన్లో పెట్టారని విమర్శించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పేరు గాంధీ... చేసేవి మాత్రం గాడ్సే పనులు, భూకబ్జాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడు కాకపోతే రేపైనా సొంతింటికి వెళ్లాల్సిందే

**హైదరాబాద్:**ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను




బీజేపీకి నిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు.అసెంబ్లీలో స్వేఛ ే కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేఛ ే ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేఛ ేఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేఛ ేఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# రైతు భరోసా నిలిపివేత ప్రచారం అవాస్తవం

**హైదరాబాద్:** తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది. ఇటువంటి ప్రచారం దురుద్దేశంతో సాగుతోందని పేర్కొంది. రాష్ట్రంలో ప్రస్తుతం 65 లక్షల మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, అలాంటి కీలక



పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడం జరగదని ఫ్యాక్ట్ చెక్ విభాగం తేల్చి చెప్పింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న వెరిఫికేషన్పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.నిజమైన రైతులకే ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో జిల్లా కమిటీలు వెరిఫికేషన్ నిర్వహిస్తున్నాయని తెలిపింది. లబ్ధిదారులకు చెల్లింపుల కోసం ఆర్థిక శాఖ జాబితాలను సిద్ధం చేసి తనిఖీలు చేపడుతోందని వెల్లడించింది. కాబట్టి రైతు భరోసా నిలిపివేస్తున్నారనే ప్రచారం పూర్తిగా తప్పుదోవ పట్టించేదిగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇదే సమయంలో, వాణిజ్య వినియోగంలో ఉన్న భూముల విషయంలో మాత్రమే శాటిలైట్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రక్రియ చేపడుతోందని వెల్లడించింది. 2024లో నిర్వహించిన సర్వేలో సుమారు నాలుగు లక్షల ఎకరాల భూమి వాణిజ్య అవసరాల కోసం వినియోగంలో ఉన్నట్లు, ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపింది.ఈ శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూమి నిజంగా సాగులో ఉందా లేదా రియల్ ఎస్టేట్ వెంచర్గా మారిందా అనే విషయాన్ని నిర్ధారిస్తామని ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది రైతు భరోసా పథకం కింద రూ.8,500 కోట్ల నుంచి రూ.9 వేల కోట్ల వరకు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించింది.

# కంది బైపాస్ రోడ్డుపై కారు- బైక్ డి. ఇద్దరికీ తీవ్ర గాయాలు

**చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని కంది బైపాస్ రోడ్డుపై కారు బైక్ ఢీకొన్న సందర్భంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని కంది బైపాస్ రోడ్డులో సాయంత్రం సుమారు శుక్రవారం నాలుగున్నర గంటల సమయంలో చేవెళ్ల నుండి సంగారెడ్డి వైపు వెళుతున్న బైకును చైతన్య స్కూల్ సమీపంలో తెలుపు రంగు కెట్రా కారు ఢీకొట్టడంతో బైక్ పై వెళుతున్న చెరుకుపల్లి విష్ణు, నవీన్ లకు తీవ్ర గాయాలయ్యాయి అని తెలిపారు. వీరిద్దరూ నగరంలోని మూసాపేట్ కు చెందిన వారిని చెప్పారు. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఇంద్రకరణకు చెందిన డ్రైవర్ సతీష్ కారు నడుపుతున్నారని చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.





# కేవల్ కిషన్ చిత్రపటానికి నివాళ్లు అర్పించిన సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు



**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//** మెదక్ ప్రాంతంలో కేవల్ కిషన్ అంటే తెలియని ప్రజలు ఉండరాని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. కేవల్ కిషన్ పేరు వింటేనే మెదక్ ప్రాంతంలో ప్రజలకు దైర్యంమని, ప్రజల కోసం పోరాడి ప్రాణాలు వదిలిన పోరాట యోధుడు కేవల్ కిషన్. అయన 65వ వర్ధంతి సందర్బంగా నర్సాపూర్ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కడారి నాగరాజు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బ్రతికిన కేవల్ కిషన్ మెదక్ జిల్లా ప్రజలకు నిరంతర చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. మెదక్ ప్రాంతంలోని భూస్వాములను గడగడాలడించిన ధీశాలుడు కేవల్ కిషన్. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట్ మండలం తుర్కల మందాపూర్ గ్రామంలో కేవల్ నారాయణ, మున్నాబాయి దంపతులకు 1922 మే 10 న కేవల్ కిషన్ జన్మించారు. మారుమూల ప్రాంతంలో పుట్టిన కేవల్ కిషన్ ఉన్నత చదువులు చదివి, ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఉద్యోగం కాదని, పేద ప్రజల హక్కుల కోసం పోరాట మార్గాన్ని ఎంచుకుని మెదక్ ప్రాంత ప్రజలకు చైతన్య దీపిక అయ్యారు. మెదక్ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలకు ఐక్యం చెస్తున్నాడానే కారణంతో1960 సంవత్సరంలో పొలంపల్లి దగ్గర రోడ్ యాక్సిడెంట్ చేసి చంపేశారు. భూస్వాములు, గ్రామీణ ప్రాంతంలోని పెత్తందారులు కేవల్ కిషన్ ను భౌతికంగా హత్య చేసినప్పటికి ప్రజలలో నేటికీ కేవల్ కిషన్ ఆశయాలు బ్రతికే ఉన్నాయి. కేవల్ కిషన్ ను హత్య చేసిన స్థలంలో ఉన్న అయన సమాధి వద్ద నేటికీ ప్రజలు డిసెంబర్ 26 నాడు బండ్లు కట్టి జాతర నిర్వహిస్తున్నారంటేనే ప్రజలమదిలో కేవల్ కిషన్ నేటికీ జీవించి ఉన్నారు.ప్రజలకోసం జీవితాంతం బ్రతకడమే కాకుండా పేద ప్రజలకు తన ఆస్థిని పంచిన ఆదర్శ నేత కేవల్ కిషన్.

1922 సంవత్సరంలోనే ఉమ్మడి మెదక్ జిల్లాలో మాడపాటి హనుమంతరావు గారి నేతృత్వంలో గ్రంధాలయ ఉద్యమం ప్రారంభమైంది.ఈ స్ఫూర్తితోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి 1930 మార్చి నెలలో జోగిపేట పట్టణంలో మూడు రోజులపాటు మొదటి మహాసభ జరిగింది.చారిత్రాత్మకమైన వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి ఈ ఆంధ్ర మహాసభ పోరాటాలు స్ఫూర్తినిచ్చాయి. మెదక్ జిల్లాలో పెట్టిచాకిరి,కుల వివక్షత,అంటరానితనం, స్త్రీలపై వేధింపులు,భాషా సాంస్కృతి అణచివేతలు కొనసాగినవి. ఆంధ్ర మహాసభ ఇచ్చిన స్ఫూర్తితో ఈ సామాజి,క ఆర్థిక అణచివేతలకు వ్యతిరేకంగా మెదక్ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటాలు జరిగాయి. తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితో జిల్లాలో ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు జరిగాయి.మెదక్ ప్రాంతం నుండి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్ళిన అనేకమంది విద్యార్థులలో ఒక్కరైనా కేవల్ కిషన్ పై తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం, కమ్యూనిస్ట్ పార్టీ ప్రభావం పడింది. మెదక్ ప్రజలను విముక్తి చేసేందుకు కేవల్ కిషన్ మెదక్ ప్రాంతానికి తిరిగివచ్చి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూస్వాములకు వ్యతిరేకంగా, సామాజిక వివక్షతపై, జామిందారుల ఆగడాలతో విసిగిపోయిన ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి పోరాటాలు నిర్వహించారు.భూమి లేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని నిరుపేద ప్రజలను సమీకరించి చేసిన భూపోరాటాలు నైజాం నవాబ్ ల గుండెల్లో రైళ్లు పరుగేత్తించారు.
ప్రజలను సమీకరించి పోరాటాలు నడిపారు.మెదక్ జిల్లాలోని అనేక గ్రామాల్లో వేలాది మంది పేద ప్రజలకు భూములు పంచారు.మెదక్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కేవల్ కిషన్ చేసిన పోరాటాల జ్ఞాపకంగా పుట్టిన పిల్లలకు కేవల్ కిషన్, కేవల్ కిషణమ్మ వంటి పేర్లు పెట్టుకుని కేవల్ కిషన్ పట్ల వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో కేవల్ కిషన్ ఆశయాలను సాధించేందుకు సీపీఎం కృషి చేస్తుంది. సంగారెడ్డి, మెదక్ జిల్లా కేంద్రాల్లో కేవల్ కిషన్ పేరుతో సిపిఎం కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజా పోరాటాలకు కేంద్రాలుగా నిలుస్తున్నవి. మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ కరోనా మహమ్మారి సమయంలో హెూమ్ క్వారంటైన్ సెంటర్ ఏర్పాటు చేసి కరోనా బాధితులకు అన్నితమై సేవలు అందించింది.గత సంవత్సరం కాలం నుండి పేద పిల్లలకు ఉచిత ట్యూషన్ సెంటర్ నడుపుతున్నది. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగే అనేక ప్రజాపోరాటాల రూపకల్పనకు కేవల్ కిషన్ భవన్ వేదిక అవుతుంది.కేవల్ కిషన్ మరణించి 65 ఏండ్లు గడుస్తున్నా నేటికీ మెదక్ జిల్లా ప్రజల గుండెల్లో చేరగని ముద్ర వేసుకున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 నాడు అయన వర్ధంతి సందర్బంగా ఆయన్ను స్మరించుకోవడానికి పొలంపల్లి గ్రామ శివారులోని కేవల్ కిషన్ సమాధి చుట్టు బండ్లుతిప్పి కేవల్ కిషన్ అంటే ఒక్క మనిషి కాదని, అయన ఒక్క శక్తి అని ప్రజలు నిరూపించడం అయన పేదల కోసం చేసిన పోరాటాలకు నిదర్శనం.ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 నాడు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కేవల్ కిషన్ వర్ధంతి సభలు నిర్వహించి, కేవల్ కిషన్ చేసిన పోరాటాలను, అయన ఆదర్శలను నేటి తరానికి అందించడానికి సిపిఎం కృషి చేస్తుంది.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నెత్రుత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుంది. రైతులను ముంచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను 4 లేబర్ కొడ్స్ గా మార్చి అమలు చేస్తుంది. శ్రమశక్తి నీతి 2025 పేరుతో లేబర్ పాలసీ తీసుకువచ్చి కార్మికుల హక్కులను కలరస్తుంది.గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు 100 రోజులు పని కల్పించేందుకు 2005 లో యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చింది. ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చి ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది.నరేగా స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబి- జి రామ్ జి 2025 చట్ట%శీ% రద్దు అయ్యే వరకు పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మతోన్మాద భావజాలనికి వ్యతిరేకంగా ప్రజలను నిరంతరం చైతన్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాడమే కేవల్ కిషన్ కు మనం అర్పించే నిజమైన నివాళి. కేవల్ కిషన్ ఆశయాల సాధనకు పునరాంకితం అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నాఘభూషణం, నర్సాగౌడ్, సంఘూగౌడ్, భూపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహాపడి పూజలో ముఖ్య అతిథిగా కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి.

**- పాల్గొన్నా జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్**

**మేడ్చల్ జిల్లా** కాప్ర డివిజన్ లో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం లో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ - అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. లక్ష్మీచెన్నకేశవ ఆలయ ధర్మకర్తల మండలి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించిందనీ పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రాలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ - భక్తులు అయ్యప్ప దీక్ష చాలా పవిత్రంగా - భక్తిశ్రద్ధలతో దీక్ష చేపడుతారని పేర్కొన్నారు. లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తలు మొదటిసారి ఆలయ ప్రాంగణంలో మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ధర్మకర్తల మండలి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆలయంలో ప్రజలు భక్తుల సౌకర్యార్థం నూతన పవర్ బోర్, ఫ్యాబ్రికెటెడ్ షెడ్ నిర్మాణం, ఆలయంలో విధ్యుత్ దీపాల సౌకర్యం, ఆలయ ప్రధాన దారి పునః నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టారని ధర్మకర్తల మండలి సభ్యులను అభినందించారు. అనంతరం అన్నప్రాసాద వితరణ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ఈఓ కృష్ణమాచారి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్,ఆలయ చైర్మన్ పుట్టు బాబురావు,దర్శకుడు మల్లా రెడ్డి, నరేందర్ గౌడ్, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, వినోద్ పాల్గొన్నారు. అయ్యప్ప మాల దారులు, భక్తులు, ప్రజలు భారీగా పాల్గొన్నారున్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి





నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, తన్నీరు శ్రీహరి, జి సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్,జగదీష్,మురళీ, కె రాజు, సోంనాధ్, నాగరాజు యాదవ్, మనోజ్ కుమార్,మూర్తుజా, సాయి కుమార్ యాదవ్, గౌతమ్ బన్నీ, శివ చింటూ, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేసిన: సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇమంపూర్ గ్రామంలో శుక్రవారం రోజున సర్పంచ్ బండకాడి బక్క స్వరూప నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో తూప్రాన్ వెటర్నరీ డాక్టర్ రమేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని సర్పంచ్ బక్క స్వరూప ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్క స్వరూప నవీన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రె కాపరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నట్టల నివారణ ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు,ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం 459 గొర్రెలు, 83 మేకలు కలిపి మొత్తం 542 మూగ జీవాలకు నట్టల నివారణ మందులు వేశామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేష్,వార్డు సభ్యులు, రైతులు, వైద్య సిబ్బంది కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు-కిష్టాపూర్ పేరుతో డివిజన్ ఏర్పాటు హర్షణీయం

**- మాజీ సర్పంచ్ ఇటబోయిన బాబు యాదవ్**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్.** పూడూరు - కిష్టాపూర్ డివిజన్ గా మారుస్తూ జీవో జారీ చేయడం హర్షించదగ్గ విషయమని పూడూరు మాజీ సర్పంచ్ ఇటబోయిన బాబు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిహెచ్ఎంసి లో విలీనం అయిన పూడూరు గ్రామం వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా కిష్టాపూర్ డివిజన్ ఏర్పాటు చేస్తూ పూడూరు గ్రామాన్ని కిష్టాపూర్ లో కలిపారని తెలిపారు. దీన్ని వ్యతిరేకిస్తూ తనతో పాటు ఇతర నాయకులు జిహెచ్ఎంసి అధికారులు, ఇతర నాయకులకు ఫిర్యాదులు, వినతులు సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. చివరకు ప్రభుత్వం పూడూరు - కిష్టాపూర్ డివిజన్ గా మారుస్తూ జీవో జారీ చేసిందన్నారు. గ్రామ ప్రజల సహకారం, మీడియా సహకారం తోపాటు నాయకుల పోరాట ఫలితమే ఈ విజయమని హర్షం వ్యక్తం చేశారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ100 రోజులు పూర్తి చేసుకున్న సి పి ఐ జెండా ఉత్సవాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భారతకమ్యూనిస్టు పార్టీ వంద రోజులు పూర్తి చేసుకొని జెండా ఉత్సవ కార్యక్రమం నిర్వహించారుప్రజా సమస్య ల పరిష్కారానికి సిపిఐ దశల వారి పోరాటాలు సిపిఐ సందర్భంల రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు1925లో ఎంఎన్రాయ్ అబ్బనీ ముక్క ర్జీ ఎస్ ఏ డాంగే, మొహమ్మద్ అలీ ముజాఫర్ అహ్మద్, బి టి రాయ్ లు స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ భారత రాజకీయ చరిత్రలో ఒక కీలకమైన స్థంభమని బ్రిటిష్ పాలనలో పేదలు కార్మికులు రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు ఎదురుగానిలిచిన పార్టీగా సిపిఐ ఆవిర్భవించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రయ్ రయ్‌లు యమ డేంజర్ గురూ - ప్రాణాలు తీస్తున్న ఓవర్ స్పీడ్

త్వరగా గమ్య స్థానం చేరుకోవాలని అడ్డదారి ప్రయాణం, రహదారులన్నీ ఖాళీగా ఉన్నాయనే ఆలోచనతో దూకుడుగా బండి నడపడం, వీటితో పాటు మితిమీరిన వేగం వందలాది ప్రాణాలను బలి తీసుకుంటోంది. రహదారిపై జాగ్రత్తగా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతేడాది రోడ్డు ప్రమాదాల్లో దేశవ్యాప్తంగా 1.77 లక్షల మంది మృతి చెందారు. వారిలో 1.24 లక్షల మంది మరణానికి అతి వేగమే కారణమని తేలింది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ యంత్రాంగం ప్రమాదాల నివారణకు కృషి చేస్తోంది. రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తుంది. కేసులు నమోదు చేయడంతో పాటు అవగాహన కూడా కల్పిస్తోంది.దూకుడుకు కళ్లెం వేసేదెలా? : నగరంలో నిత్యం 25 నుంచి 30 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని అంచనా. అంతర్రాష్ట్ర, జిల్లాల నుంచి అదనంగా 5 లక్షలకు పైగా బండ్లు వస్తుంటాయి. ప్రధాన మార్గాల్లో ప్రమాదకరంగా గుంతలు, యూటర్న్ దూరంగా ఉండటంతో అడ్డదారి ప్రయాణంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశిస్తున్న ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలతో సమస్య జఠిలమవుతోంది.

# పూడూరు- కిష్టాపూర్ డివిజన్ ను ఏర్పాటు చేయడం హర్షణీయం




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్.** పూడూరు– కిష్టాపూర్ పేరుతో డివిజన్ వార్డును ఏర్పాటు చేయడం పట్ల పలువురు పూడూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ కిష్టాపూర్ పేరుతో ఏర్పాటు చేసిన వార్డును పూడూరు గ్రామస్తుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని పూడూరు–కిష్టాపూర్ పేరుతో వార్డును ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ గెజిట్ విడుదల చేసిందన్నారు.కిష్టాపూర్ వాసుల అభ్యంతరాలను కూడా దృష్టిలో పెట్టుకొని పూడూరు–కిష్టాపూర్ డివిజన్ వార్డును ఏర్పాటు చేసిందన్నారు.తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.దీంతో పాటుగా వార్డు ఏర్పాటుకు సహకారం అందించిన ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో గ్రామస్తులు గొంగళ్ల సత్యనారాయణరెడ్డి,సింగరేణి పోచయ్య,గొంగళ్ల శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు బాబు యాదవ్,కోలా స్రవంతి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ నీరుడి రఘు,పుట్నాల నర్సింహ,తుపాకుల కృష్ణ,యాటవెల్లి హన్మంత్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపినా పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేం నరేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ ఏమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,కుత్బుల్లాపూర్,కూకట్పల్లి నియోజకవర్గాల ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ,బండి రమేష్,టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ,జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వీరేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినా జవహర్ నాగర్ బీజేపీ నాయకులు.





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి తూల్ల వీరేందర్ గౌడ్ పుట్టిన రోజు శుభ సందర్భంగా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ వారి నివాసంలో కలిసి రాష్ట్ర బిజెపి కార్యదర్శి వీరేంద్ర గౌడ్ కి జవహర్ నాగర్ బీజేపీ అధ్యక్షుడు కాళికోట కమలాకర్ రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్,కార్యదర్శి , మరియు నాయకులు,కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుతో రేండ్ల శంకర్‌కు జాతీయ గుర్తింపు



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా హైదరాబాద్‌లో ఘనంగా సన్మానం %-% రాజ్యాంగ విలువలకు నిబద్ధతకు ప్రశంసలుభారతదేశంలో అత్యున్నత గౌరవంగా భావించబడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును హెూలియదాసరి రాష్ట్ర కోశాధికారి, 78 సంచార జాతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు రేండ్ల శంకర్ అందుకున్నారు.ఈ జాతీయ అవార్డు ప్రదాన కార్యక్రమం 14-12-2025న న్యూఢిల్లీలో నిర్వహించాల్సి ఉండగా, అదే రోజు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగడంతో,"డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాకు కల్పించిన రాజ్యాంగ హక్కును వినియోగించుకోవడం నా బాధ్యత" అంటూ శంకర్ న్యూఢిల్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్య బాధ్యతను ముందుగా భావించారు.ఈ విషయం తెలుసుకున్న భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ వారు శంకర్ రాజ్యాంగ నిబద్ధతను అభినందిస్తూ, ఈ జాతీయ అవార్డును ప్రత్యేకంగా హైదరాబాద్‌కు పంపించారు.జాతీయ మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో, సామాజిక ఉద్యమకారుడు ఆవుల బలనందం అన్న 80వ జయంతి వేడుకల సందర్భంగా, రేండ్ల శంకర్ ని ఘనంగా సన్మానించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అధికారికంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గణశాల వెంకటేష్, భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ ప్రతినిధులు, జాతీయ మాలల ఐక్య వేదిక నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రేండ్ల శంకర్ మాట్లాడుతూ, "ఈ ప్రతిష్టాత్మక అవార్డు నాకు లభించడం ఎంతో గర్వంగా ఉంది. మీ అందరి ఆశీర్వాదంతో మరింత ఉత్సాహంగా సమాజ సేవ చేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తాను" అని తెలిపారు.

# మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సదాశివపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవంలో మెదక్ మాజీ ఎంపీ ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి గారిని చింత ప్రభాకర్ గారిని నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి భక్తి, శరణాగతి భావం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారుచింతా ప్రభాకర్ మాట్లాడుతూ. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సి డి సిచైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, శివరాజ్ పాటేల్, చింతా సాయినాథ్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కలెక్టర్

**పాపన్నపేట్ మండల కేంద్రంలోని**
**పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి టఆంజనేయులు**
ఊమెదక్ జిల్లా పాపన్నపేట మండలం పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృశ్య సారించాలని లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడినాయని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు.

ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం కీసర లో చైనా మంజా విక్రయం...చోద్యం చూస్తున్నా అధికారులు.







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో చైనా మంజా విక్రయలు జోరందుకున్నాయి. పిల్లల చేతిలో చైనా మంజా ఆటగా మొదలు పెట్టి ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది. కీసర లోని మల్లికార్జున నగర్లో పినింటీ సుధాకర్ రెడ్డి కొడుకు మెడకు చుట్టూ కొని, పెద్ద గాయం తో ప్రాణాలతో బయటపడ్డాడు.ప్రభుత్వం,అధికారులు ఎన్నిసార్లు చెప్పినా దుకాణం దారులు పట్టించుకోకుండా మళ్ళీ,మళ్ళీ చైనా మంజా విక్రయలు జరుపుతున్నారు. ఆట మోజులో పిల్లలు కొంటున్నారు.అధికారులు మరింత కట్టడి చేసి, దుకాణం ధరులపై కటినంగా వ్యవహరించి, ఈ చైనా మంజా విక్రయలు జరిపే దుకాణాల పై చట్టా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇదివరకే ఒకరికి ముక్కుకు గాయాలు అయ్యాయి. మరొకరికి తృటిలో ప్రమాదం తప్పింది అని కీసర ప్రజలు ఒక సందర్భం లో తెలిపారు.లాభాల వేటలో పడి వినియోగ దారుల రక్షణా పట్టించుకోకుండా ఉన్నా విక్రయ ధరుల ను కట్టడి చేసి ప్రజల శ్రేయస్సు కోసం అధికారులు పాటుపడాలని కోరుకొంటున్నారు.

# ముగిసిన విచారణ ఇంటికి ప్రభాకర్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 26: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ముగిసింది. (శుక్రవారం) ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభాకర్ రావుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల తర్వాత ప్రభాకర్ ఇంటికి వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 14 రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను ఫైనల్ ఛార్జ్ షీట్‌లో పొందుపర్చనున్న సిట్.. జనవరి 16న సుప్రీంకోర్టుకు నివేదిక ఇవ్వనున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును సిట్ దర్యాప్తు బృందం 14 రోజుల పాటు విచారించింది. మొదటి దశలో డిసెంబర్ 12 నుంచి 18 వరకు ప్రభాకర్ రావును విచారించింది సిట్ బృందం. అయితే విచారణలో ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్‌కు సహకరించలేదని.. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి 25 వరకు మరోసారి కస్టోడియల్ విచారణకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో మొత్తం 14 రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారించారు. ఈ కేసులో మిగిలిన



నిందితులుగా ఉన్న తిరుపతన్నరావు, భుజంగరావు, రాధాకిషన్ రావును విచారించినట్లు తెలుస్తోంది. వీరందరినీ వేర్వేరుగా సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు సమాచారం.అప్పట్లో ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో అప్పటి మాజీ మంత్రి హరీష్‌రావును ఎందుకు కలిశారని ప్రశ్నించగా.. అతనికి ప్రాణహానీ ఉండటంతో రక్షణ కోసం కల్పించడం కోసమే కలిసినట్లు సిట్ అధికారుల ఎదుట ఒప్పుకున్నారు. వీటితో పాటు ప్రభాకర్ రావు పదవీవిరమణ అయినప్పటికీ పదవిని కొనసాగించడంలో ఆంతర్యమేంటి అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే అప్పటి సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కే తెలియాలంటూ సిట్ అధికారులకే ప్రభాకర్ రావు ఎదురు ప్రశ్న వేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ఈ కేసుకు సంబంధించి అప్పట్లో మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుతో పాటు మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా విచారించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రభాకర్ రావు కుమారుడు నిశాంత్ రావును కూడా సిట్ అధికారులు విచారించారు. గతంలో ఆరువేల ఫోన్ నెంబర్లు ట్యాపంరింగ్ చేసి రాజకీయ నేతలతో పాటు వ్యాపారవేత్తలను బెదిరించి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఆర్థిక లావాదేవీలపై ప్రభాకర్ రావు బంధువుల స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. నెలలోపు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి దర్యాప్తును పూర్తి చేయాలని కొత్తగా ఏర్పడిన సిట్ బృందానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో జనవరి 16లోపు రాబట్టేందుకు సిట్ బృందం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఊహించని పరిణామం

హైదరాబాద్, డిసెంబరు26 : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో (శుక్రవారం) ప్రత్యేక దర్యాప్తు బృందం మరోసారి విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ చేపట్టింది.ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది.2020 నుంచి కాల్ రికార్డుల పరిశీలన సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు.



నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని ఆదేశించిందని అన్నారు. అధికారుల ఆదేశాల మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించుకున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు.ఫోన్ ట్యాపింగ్‌పై అనుమానంతన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.నూతన సిట్‌పై విశ్వాసంనూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు.కేసు ప్రాధాన్యతఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిందా?, అధికార దుర్వినియోగం జరిగిందా? అనే ప్రశ్నలు ఈ కేసుతో ముడిపడి ఉన్నాయి. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడైన ఆరా మస్తాన్ పేరు ఈ కేసులోకి రావడంతో మరింత ప్రాధాన్యం ఏర్పడింది.రాజకీయాలపై ప్రభావంఈ కేసులో సిట్ అధికారుల ముమ్మరంగా దర్యాప్తు చేస్తుండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మేం తిట్టడం మొదలుపెడితే హుస్సేన్ సాగర్‌లో దూకి సచ్చిపోతావ్

హైదరాబాద్, డిసెంబరు26 సీఎం రేవంత్ రెడ్డి భాష మీద మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి భాషను వింటే ముఖ్యమంత్రివా.. చిల్లరగానివా అని అనుకుంటున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. నీ అవ్వ అంటే చిన్న పిల్లాడు కూడా దవడ పగలగొడ్తాడని తెలిపారు.కేసీఆర్ పెట్టిన భిక్షతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ అన్నారు. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణను సాధించారని తెలిపారు. పాలమూరు %-% రంగారెడ్డి డీపీఆర్ తిరిగి వచ్చిందని.. ఏం చేస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించారని తెలిపారు. 90 శాతం పూర్తయిన ప్రాజెక్టును ఎందుకు వదిలేశారని అడిగారని పేర్కొన్నారు. నిన్ను ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. రేవంత్



రెడ్డిది నోరా.. మోరీనా అని ధ్వజమెత్తారు.రాక్షసుడు తెలంగాణను పరిపాలిస్తున్నట్లుగా ఉందని సుంకె రవిశంకర్ విమర్శించారు. బలుపా.. అహంకారమా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు. మేం తిట్టడం మొదలుపెడితే హుస్సేన్‌సాగర్‌లో దూకి సచ్చిపోతావని మండిపడ్డారు. నీ చావు మాటలు ఏంటి అని ప్రశ్నించారు. నువ్వు కొండముచ్చులెక్క ఉన్నావని విమర్శించారు. కేటీఆర్ సూపర్‌స్టార్ లెక్క ఉన్నాడని అన్నారు. ముఖ్యమంత్రి ఎలా మాట్లాడాలో శిక్షణ ఇవ్వాలని ఐఏఎస్‌లకు సూచించారు. దుర్యోధనుడు, రావణాసురుడి లెక్క రేవంత్ రెడ్డి తీరు ఉందని అన్నారు. 2028లో జరిగే కురుక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ దహనమైపోతుందని తెలిపారు. తొండల భాష, రండల భాష ఇకనైనా మానుకోవాలని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. రేవంత్ రెడ్డిని ఎర్రగడ్డ పిచ్చాస్పత్రిలో చూపించాలని పీసీసీ చీఫ్, మంత్రులకు సూచించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

# టీజీపీఎస్సీ కార్యదర్శిగా సిరిసిల్ల కలెక్టర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పాటు కొందరు గ్రూప్-1 అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించగా, ముఖ్యంగా జీహెచ్ఎంసీలో కొత్తగా ఏర్పాటైన జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈమేరకు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.తాజా బదిలీల్లో భాగంగా, సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేశ్ రంజన్‌ను హెచ్ఎ ఒడీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయ నకు పురావస్తుశాఖ సంచాలకులుగా, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావుకు పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవోగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐటీశాఖ




ఉపకార్యదర్శి భవేష్ మిశ్రాకు పరిశ్రమలు, పెట్టుబడులశాఖ అడిషనల్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జీహెచ్ఎంసీలో జోన్ల సంఖ్యను 6 నుంచి 12కు పెంచిన నేపథ్యంలో, వీటికి 12 మంది జోనల్ కమిషనర్లను నియమించారు. ఇందులో భాగంగా, రాధికా గుప్తాను ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా బదిలీ చేయడంతో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా అదనపు బాధ్య తలు అప్పగించారు. ఎస్సీ కార్పొరేషన్‌లో జీఎంగా పనిచేస్తున్న డి. హన్మంతునాయక్‌కు కార్పొరేషన్ వీసీ, ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక గత కొంతకాలంగా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న జి. జితేందర్ రెడ్డిని హైదరాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమించారు. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్న ఎం. హరితను టీజీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ చేశారు. అదే జిల్లాకు అదనపు కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కు సిరిసిల్ల కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు.ఈవీ నరసింహారెడ్డి మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమిరారు. నిర్మలా కాంతి వెస్లీ హ్యూమన్‌రైట్స్ కమిషన్ సెక్రటరీగా నియమితులయ్యారు. అలాగే బీ. షఫీఉల్లా(ఐఎఫ్ఎస్)కు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మెరిట్ కోటాలో సీఎం అయిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయ్యారన్నారు. నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు.రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్



హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌కు గుండు సున్నా.2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు.పిచ్చి ఆలోచనలు మానుకోవాలి కేటీఆర్..పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటీఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య() గురువారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను



స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు.రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమిది

జూలూరుపాడు, డిసెంబర్ 26 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి సోయిలేని, పస లేని విమర్శలు అని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పూర్తిగా బూతు మాటలకే పరిమితమై, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. కొడంగల్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై రేవంత్



రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన ముఖ్యమంత్రే, ఇలా అనుచిత వ్యాఖ్యలతో వివాదాలు సృష్టించడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని రెండేండ్ల పాలనలో నెరవేర్చినవి ఎన్ని అని ఆయన ప్రశ్నించారు. హామీల గురించి ప్రశ్నించిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుపై వ్యక్తిగత దూషణలకు దిగడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో ప్రజలు రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



చివ్వెంల, డిసెంబర్ 26 : చివ్వెంల మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో శుక్రవారం పలువురు మృతిచెందగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చివ్వెంల మండల కేంద్రంలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన మాదాసు బుచ్చయ్య, చిన్న కుమారుడు మాదాసు లోకేశ్ మృతదేహాలకు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గుంపుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నాతాల నారాయణమ్మ మృతదేహానికి, అదేవిదంగా లక్ష్మినాయక్ తండాలో అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో నిరసన

రామగిరి, డిసెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య,



రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన సందర్భంగా కనీస మద్దతు ధర చట్టం చేస్తామని విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చి దొడ్డిదారిన అమలు చేయడానికి కుట్ల చేస్తుందన్నారు. స్వాతంత్రానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని, దీని ద్వారా రాష్ట్రాలకు 40 శాతం నిధులు వాటా ఉండాలని చెప్పడం వలన ఈ పథకం నిర్వీర్యమై పనులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులకు ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా తొలగించి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా తెస్తున్న చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని దశలవారీగా జనవరి 19 కార్మిక కర్షక మైత్రి దినోత్సవం వరకు గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్, రైతు సంఘం జిల్లా నాయకుడు కుంభం కృష్ణారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సంఘాల నాయకులు గంజి నాగరాజు మన్నెం భిక్షం, పోలే సత్యనారాయణ, సర్దార్ అలీ, కట్ట అంజయ్య, బొల్లు రవీందర్, గంజి రాజేశ్, ఆవుల అనురాధ, సల్లోజు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం



**అన్నమయ్య, డిసెంబర్ 26:** నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏడుగురు నిందితులను కస్టడీ కోరుతూ తంబళ్లపల్లి కోర్టులో ఎక్సైజ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరుగగా.. ఐదుగురు నిందితులను మూడు రోజులపాటు కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం నిందితులు మదనపల్లె సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే.కోర్టు అనుమతి మేరకు ఏ1 అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ26 జగన్మోహన్ రావు, ఏ 28 తాండ్ర రమేష్, ఏ 27తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఏ 29 షేక్ అల్లబక్షులను (శుక్రవారం) ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నిందితులను ముందుగా వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత అక్కడి నుంచి మదనపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు వారిని తరలించనున్నారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు.

# హిందూపురంలో కర్ణాటక వాసి హత్య




**హిందూపురం(అనంతపురం):** సెల్‌ఫోన్ చోరీ చేశాడని అనుమానంతో హిందూపురం పట్టణంలోని బెడ్డింగ్ సెంటర్ వద్ద వ్యక్తిని గురువారం రాత్రి హత్య చేశారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక( రాష్ట్రం తుమకూరు జిల్లా క్యాతగుండనహళ్లికి చెందిన మహిపాల్ (44) కొన్ని రోజులుగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో గల కామన్ బెడ్డింగ్ సెంటర్‌లో రాత్రిపూ ట ఉంటూ, పగటిపూట ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్తుండేవాడు. గురువారం ఎప్పటిలాగే ఉదయం బెడ్డింగ్ సెంటర్ నుంచి పనికోసం చిన్న మార్కెట్‌కి వెళ్లాడు.కొద్దిసేపటికి అక్కడికి ఐదుగురు ఆటోలో వచ్చి మహిపాల్‌ను తీసుకెళ్లారు. పగలంతా ఆటోలోనే తిప్పుతూ చితకబాదారు. సాయంత్రం బెడ్డింగ్ సెంటర్‌కు తీసుకెళ్లి అక్కడ కూడా విచక్షణా రహితంగా కొట్టడంతో మృతిచెందాడు. అక్కడి షాపుల వారు వనట్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకునేసరికి ముగ్గురూ పరారయ్యారు. మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హత్యచేసిన వారు కూడా కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరుకు చెందిన వారుగా తెలుస్తోంది. సెల్‌ఫోన్ కోసమే కొట్టి చంపారా, ఇతర కారణాలతో హత్య చేశారా.. అనేది పోలీసుల దర్యాప్తులో తేలనుంది. ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు పుట్టపర్తి నుంచి డాగ్ స్క్వాడ్‌ను రప్పిస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ రాజగోపాల్ తెలిపారు. కటుంబ సభ్యులు వచ్చి ఫిర్యాదు చేశాక మృతదేహాన్ని ఆస్పత్రికి తరలిస్తామన్నారు.

# ప్రజలకు, ఆటో, క్యాబ్ డ్రైవర్‌లకు గుడ్‌న్యూస్





**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పినట్లుగానే 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ 'ఆంధ్రా ట్యాక్సీ' అనే కొత్త యాప్‌ను ప్రారంభించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆటో, ట్యాక్సీ యూనియన్ల ప్రతినిధులు, రవాణా, పర్యాటక శాఖ అధికారులతో కలెక్టర్ ఈ యాప్‌ను ఆవిష్కరించారు. యాప్‌ను ఆవిష్కరించిన అనంతరం, కలెక్టర్ లక్ష్మీశ స్వయంగా ఒక ఆటోను బుక్ చేసుకుని, కలెక్టరేట్ నుంచి బెంజిసర్కిల్ వరకు ప్రయాణించి యాప్ పనితీరును పరిశీలించారు. ఈ యాప్ ద్వారా పర్యాటకులకు అందుబాటు ధరల్లో, సురక్షితమైన ప్రయాణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఈ 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌లో పర్యాటక ప్రాంతాల సమాచారంతో పాటు, వ్యవసాయ డ్రోన్, రవాణా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. పర్యాటకులు క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా సులభంగా ఆటో, ట్యాక్సీలను బుక్ చేసుకోవచ్చు. ఒకటి రెండు రోజుల్లో పర్యాటక ప్యాకేజీలు కూడా ఈ యాప్‌లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఓ పోర్టల్/యాప్‌ను రూపొందించింది.ఈ ఆంధ్రా ట్యాక్స్ యాప్ అత్యంత సురక్షితమైనదని.. పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా పర్యాటకులు, సందర్శకులు తక్కువ ధరల్లో, సౌకర్యంగా, భద్రంగా ప్రయాణించవచ్చు. స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఎక్కువ డబ్బులు అడుగుతున్న సమస్యకు ఈ యాప్ ద్వారా చెక్ పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. యాప్ సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పర్యాటకుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఉత్తమ సేవలు అందించిన వారికి తగిన గౌరవం దక్కుతుంది. ఈ యాప్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు చెబుతున్నారు.

# తిరుమల భక్తులకు అలర్ట్



**తిరుమల :** శ్రీవారిని దర్శించుకునే భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. వరుస సెలవులు రావడంతో ప్రస్తుతం కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం కలగడానికి సుమారు 30 గంటల కంటే ఎక్కువ సమయం పడుతోంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, భక్తుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆఫ్ లైన్ కౌంటర్లలో ఇచ్చే శ్రీవాణి దర్శన టికెట్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.రేపటి నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఈ టికెట్లు అందుబాటులో ఉండవు. ఇప్పటికే డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 1వ తేదీ వరకు కూడా టికెట్లు జారీ చేయకూడదని టీటీడీ నిర్ణయించింది. భారీ రద్దీ కారణంగా క్యూలైన్లు నిండిపోవడంతో, సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం కోసమే టీటీడీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.అయితే, జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కేవలం ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ దర్శనం కల్పిస్తారు. తిరిగి జనవరి 9 నుంచి శ్రీవాణి టికెట్లను యథావిధిగా అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో బోర్డు ఉంది. భవిష్యత్తులో కూడా ఆఫ్ లైన్ పద్ధతిని పూర్తిగా తీసేసి, కేవలం ఆన్ లైన్ ద్వారానే టికెట్లు ఇచ్చేలా టీటీడీ ప్లాన్ చేస్తోంది. రోజుకు 1000 టికెట్లను ఆన్ లైన్ లో ఒకరోజు ముందుగా విడుదల చేయాలని భావిస్తోంది. దీనివల్ల తిరుమల మరియు రేణిగుంట విమానాశ్రయంలో ఉన్న కౌంటర్ల వద్ద రద్దీ తగ్గుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

# క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది



మనిషిలోని క్షమాగుణమే అతడిని ఉన్నత స్థితిలో నిలుపుతుందని ఆర్ఎస్ఎస్ చీప్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతిలోని సంస్క ృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ.. మనమంతా ఈ ప్రపంచానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నా రు. మానసిక సంత ృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదని పేర్కొన్నారు.కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఎంతో కొంత ఇవ్వాల న్నారు. మనుషులందరికీ సౌఖ్యం, సదుపాయాలు కావాలని చెప్పారు. సుఖమనేది కేవలం భౌతికప ˇమైనదని ఆయన అభివరి?ంచారు. సుఖదు:ఖాలు తాత్కాలికమైనవన్నారు. అభివ ృద్ధి చెందిన దేశాల్లో అభివ ృద్ధితోపాటే వినాశం సైతం వచ్చేసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మనం పొందుతున్న వాటిలో రెండో కోణం కూడా ఉంటుందన్నారు.భారత్ కచ్చితంగా ప్రపంచంలోనే గొప్ప దేశం అవుతుందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం ఉన్నతిలోకి రావడంతోపాటు.. ప్రపంచానికి మన దేశం ఏమి ఇవ్వగలమే అంశంపై ద ృష్టి పెట్టాలని ఆయన సూచించారు. స ృష్టిలో ప్రతి ఒక్కరికి సుఖం కావాలన్నారు. మనిషి సాధించే జ్ఞానంతో సుఖాన్ని సాధించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆహారం, నిద్రం, మైథునం జంతువులకు ఆనందాన్ని ఇస్తాయని.. జంతువు కంటే మనిషి భిన్నమైన వాడని పేర్కొన్నారు. ఏ జంతువు ఆత్మహత్య చేసుకోదన్నారు. శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నదని తెలిసిన వాడు మనిషి అని తెలిపారు.భౌతిక అవసరాలు తీర్చుకోవడం మాత్రమే వికాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో సుఖంగా ఉన్నవాళ్లు దుఃఖంతో ఉన్నవారు అని రెండు వర్గాలు తయారు కాకూడదని చెప్పారు. సుఖంగా ఉన్నవారు అందరి సుఖంగా ఉండాలని కోరుకోవాలని.. అహంకారంతో ఉండకూడదని ఆయన సూచించారు. భౌతిక అంశాల జ్ఞానాన్ని విజ్ఞానమని.. అంతర్ జ్ఞానాన్ని జ్ఞానమని అంటారని వివరించారు. విజ్ఞానంతో మాత్రమే కొట్టుకుపోకూడదని చెప్పారు.భారతీయ విజ్ఞాన సమ్మేళనం లక్ష్యం జ్ఞానం ప్రపంచంలోని అందరికీ దగ్గర చేయడం కావాలన్నారు. ఎవరికి ఏ భాష వచ్చొ ఆ భాషలో అందుబాటులోకి తీసుకుపోవాల్సి ఉందని తెలిపారు. అప్పుడే అందరిలో బుద్ధి వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయుల డీఎన్ఏలో మాత్రమే ధర్మ ద ృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. మనం విశ్వ గురువు కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, ధర్మ జ్ఞానాల్లో సంపూర?ంగా మనం ప్రపంచానికి శక్తిని..ద ృష్టిని.. ఇవ్వాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు.

# నిమ్మకూరు రావడం ఓ స్వీట్ మెమోరీ: భువనేశ్వరి



**కృష్ణా జిల్లా, డిసెంబర్ 26:** విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి అన్నారు. (శుక్రవారం) నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు.ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్ద పెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు.సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని కోరారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. వేసవి సెలవులకు నిమ్మకూరు రావడం, ఆర్టీసీ బస్సులో పామర్రు వెళ్లి సినిమాలు చూడటం వంటి తీపి గుర్తులను గ్రామస్తులతో పంచుకున్నారు. ఇది అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది.తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు.ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ



**అమరావతి, డిసెంబర్ 26:** మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంలో విలీనం అనంతరం మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనానికి ముందు మెడికల్ అన్ ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం ఉండదే. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.కార్పొరేషన్‌లో ఉండగా 21 కేటగిరీలో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్నామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరీల్లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి కండక్టర్, రికార్డు ట్రేసర్, అసిస్టెంట్ మెకానిక్ /శ్రామిక్ ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హత బట్టి ఉద్యోగాలివ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ ఉద్యోగానికీ అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మెడికల్ అన్ ఫిట్ వల్ల వాలంటరీ రిటైర్డ్ అవ్వాలనుకునే వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు చేకూరేలా తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీపీటీడీ కమిషనర్‌కు ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. అలాగే తదుపరి చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు ఆర్టీసీలో ఉద్యోగులందరికీ ప్రయోజనా లివ్వడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వడంపై ఆనందం తెలుపుతున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ నేతలతో పాటు ఆర్టీసీ ఈయూ, కార్మిక పరిషత్ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# వేల సిమ్ కార్డులు టెక్నో పరికరాలతో కోట్లల్లో ఫ్రాడ్




**అమరావతి, డిసెంబర్ 26:** సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు ( అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూ టర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లా డుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగా డిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతు న్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు.దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు.ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను వీరు మోసం చేస్తున్నారని సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ వెల్లడించారు.

# వంగవీటి రంగా వర్ధంతి జగన్ ట్వీట్ వెనుక అసలు వ్యూహం ఏంటి



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. కాపు సామాజిక వర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా జగన్ ఆయనకు నివాళులు అర్పించారు. పేదల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు రంగా అంటూ జగన్ కొనియాడారు. అయితే, గత ఐదేళ్ల పాలనలో రంగా పేరును పెద్దగా ప్రస్తావించని జగన్, ఇప్పుడు అకస్మాత్తుగా స్పందించడం వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా వైసీపీలో ఉన్న సమయంలో పార్టీ పరంగా రంగా జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. కానీ రాధా వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లిన తర్వాత, వైసీపీ ప్రభుత్వం రంగా జ్ఞాపకాలను పక్కన పెట్టేసిందనే విమర్శలు ఉన్నాయి. కనీసం అధికారికంగా కూడా ఆయన పేరును పెద్దగా తలచుకోలేదు. అలాంటిది ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ స్వయంగా ట్వీట్ చేయడం ద్వారా రంగా అభిమానులను, ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ ఇప్పుడు రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు. ఆమె త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం జరుగుతోంది. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. రాధా-రంగా మిత్రమండలి సలహాల మేరకు తన భవిష్యత్ నిర్ణయం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ తరుణంలో జగన్ చేసిన ట్వీట్.. ఆశా కిరణ్‌ను వైసీపీ వైపు ఆహ్వానించే ప్రయత్న మా? లేక రంగా మద్దతుదారుల సానుభూ తిని తిరిగి సంపాదించుకునే ఎత్తుగడనా? అనే సందేహాలు మొదలయ్యాయిమొత్తానికి, వంగవీటి రంగా వర్ధంతిని పురస్కరించుకుని జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపుతున్నాయి. రాబోయే రోజుల్లో వంగవీటి కుటుంబం నుంచి ఆశా కిరణ్ వైసీపీ గూటికి చేరుతారా? లేదా జగన్ చేసిన ఈ నివాళి కేవలం సాధారణ రాజకీయ ప్రక్రియగానే మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాలి. ఏది ఏమైనా, విజయవాడ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే రంగా పేరు ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

# బాల పురస్కారం అందుకున్న క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీఅందుకున్నారు. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా 14 ఏళ్ల ఆ క్రికెటర్ అవార్డును స్వీకరించారు. ఢిల్లీలో ఇవాళ ఆ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధైర్యసాహసాలు, కళలు, సంస్క ృతి, పర్యావరణం, ఇన్నోవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బాల పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవార్డు స్వీకరించే క్రమంలో క్రికెటర్ వైభవ్ ఇవాళ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. వాస్తవానికి బీహార్, మణిపూర్ మధ్య ఇవాళ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ జరుగుతున్నది. కానీ ఆ మ్యాచ్‌లో వైభవ్ ఆడడం లేదు. 5 నుంచి 18 ఏళ్లు ఉన్నవారికి బాల్ పురస్కారాలు అందజేస్తారు. వైభవ్‌తో పాటు మొత్తం 19 మంది పిల్లలకు వివిధ రంగాల్లో అవార్డులను అందజేయనున్నారు. మీరు సాధించిన ఘనత యావత్ దేశానికి ప్రేరణగా నిలుస్తుందని, ఇవాళ గుర్తింపు పొందిన ప్రతి చిన్నారి చాలా ముఖ్యమైన , విలువైన వ్యక్తులు అని, అలాంటి నైపుణ్యం ఉన్న పిల్లల వల్లే ప్రపంచవ్యాప్తంగా దేశానికి గుర్తింపు వస్తున్నదని రాష్ట్రపతి ముర్ము అన్నారు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా రెండు రోజుల క్రితం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 190 రన్స్ ఛేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సీజన్‌లో అతను మళ్లీ విజయ్ హజరే మ్యాచ్‌లను ఆడేది అనుమానంగాఉన్నది. ఆ యువ క్రికెటర్ అండర్19 జట్టుతో జతకలవనున్నాడు. జనవరి 15వ తేదీ నుంచి అండర్19 వరల్డ్‌కప్ జరగనున్నది. ఆ ప్రిపరేషన్ కోసం అతను విజయ్ హజారే ట్రోఫీ మిస్సయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఇంటి కొనుగోలు లేదా నిర్మాణం కోసం అప్పుల చేయకండి




ఇల్లు కొనడం లేదా నిర్మించడం అనేది నేడు ప్రతి ఉద్యోగికీ ఒక పెద్ద కల. ఈ అవసరాన్ని ద ృష్టిలో ఉంచుకుని తన సభ్యులు గ ృహ ఖర్చుల కోసం వారి నిధులను ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తుంది. కొత్త 3.0 వ్యవస్థతో ఈ ప్రక్రియ మునుపటి కంటే సులభం, వేగంగా మారింది. అయితే గ ృహనిర్మాణానికి విత్‌డ్రాలు సాధ్యమే అయినప్పటికీ, డిపాజిట్ చేసిన పూర్తి మొత్తం తిరిగి ఇవ్వరు. నిబంధనల ప్రకారం.. ఇంటి కొనుగోలు లేదా నిర్మాణం, గ ృహ రుణం తిరిగి చెల్లించడం లేదా పునరుద్ధరణ కోసం విత్‌డ్రాలకు అనుమతి ఉంది. ఈ సౌకర్యాలు నిర్దిష్ట నియమాలు పరిమితులకు లోబడి ఉంటాయి. 3.0లో ప్రక్రియ ఆన్‌లైన్‌లోకి మారినప్పటికీ, విత్‌డ్రా పరిమితులు, షరతులు అలాగే ఉన్నాయి, అంటే ప్రక్రియ సరళంగా మారింది, నియమాలు మారలేదు. విత్‌డ్రా కోసం మీరు క్రియాశీల సభ్యుడిగా ఉండాలి, చెల్లుబాటు అయ్యే కలిగి ఉండాలి, మీ పూర్తిగా అప్డేట్ చేసి ఉండాలి. విత్‌డ్రా చేసే సమయంలో ఇల్లు మీ పేరు, మీ జీవిత భాగస్వామి పేరు లేదా ఉమ్మడి పేరు మీద ఉండాలి. యాజమాన్య రుజువు లేకుండా, గ ృహనిర్మాణం కోసం మీ క్లయిమ్ అంగీకరించబడదు. సాధారణంగా కొత్త ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి కనీసం 3 నుండి 5 సంవత్సరాల సర్వీస్ అవసరం. గ ృహ రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఈ కాలం ఎక్కువ, ఉపసంహరణలు సాధారణంగా 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన తర్వాత మాత్రమే అనుమతించబడతాయి. గ ృహ మరమ్మతులు లేదా పునరుద్ధరణల కోసం, ఇల్లు కనీసం 5 సంవత్సరాలు ఉనికిలో ఉండాలి. ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు లేదా నిర్మించేటప్పుడు, మొత్తం %భాఖీ% బ్యాలెన్స్‌లో గరిష్టంగా 90 శాతం ఉపసంహరించుకోవచ్చు. రెండవ పరిమితి కూడా వర్తిస్తుంది, ఇది 36 నెలల ప్రాథమిక జీతం, కరువు భత్యం. ఈ రెండు మొత్తాలలో తక్కువ మొత్తం %భాఖీ%గా లభిస్తుంది. గ ృహ రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తుంటే, మొత్తం బ్యాలెన్స్‌లో 90 శాతం వరకు ఉపసంహరించుకోవచ్చు. అయితే పునరుద్ధరణ ప్రయోజనాల కోసం 12 నెలల ప్రాథమిక జీతం, మాత్రమే అనుమతించబడతాయి. ఈ రెండు ప్రయోజనాలను జీవితకాలంలో పరిమిత సంఖ్యలో మాత్రమే పొందవచ్చు.

# ఆమెదే ఆధిపత్యం




ఢిల్లీ: భారత క్రీడా రంగానికి మరుపురాని విజయాలను, తీపి గుర్తులను అందించిన 2025 మరో ఐదు రోజుల్లో ముగియబోతున్నది. మును పెన్నడూ లేని విధంగా ఈ ఏడాది జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై మన క్రీడాకారులు సత్తాచాటారు. మరీ ముఖ్యంగా అబ్బాయిలతో పోలిస్తే మహిళా క్రీడాకారిణులు అంచనాలకు మించి రాణించి ప్రపంచ క్రీడా యవనికపై మువ్వన్నెల పతకాన్ని సగర్వంగా రెపరెపలాడించారు. క్రికెట్‌లో మహిళల వన్డే ప్రపంచకప్, చెస్‌లో దివ్య దేశ్‌ముఖ్ కొత్త మహారాణిగా అవతరించడం, ఆర్చరీలో శీతల్ దేవి చూపిన తెగువ.. వంటి ఎన్నో ఘనతలు ఈ ఏడాదే సొంతమయ్యాయి. ఏడాదికి వీడ్కోలు చెప్పబోతున్న సందర్భంగా పలు క్రీడల్లో భారత క్రీడాకారులు సాధించిన విజయాలు, అందుకున్న ఘనతలు, చేదు ఓటములు, మరుపురాని క్షణాలపై ప్రత్యేక కథనం.అందిన ద్రాక్షభారత్‌లో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. అయితే పురుషులతో పాటు మహిళలూ ఈ ఆట ఆడుతున్నా.. మెన్స్ టీమ్స్‌కున్న సౌకర్యాలు, వారికున్నంత ఆకర్షణ, వేతనాల్లో వివక్ష వంటి ఎన్నో ఇబ్బందులను ‘ఉమెన్ ఇన్ బ్లూ’ ఎదుర్కొన్నది. దీనికి తోడు భారత ఖాతాలో ఎన్నో దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ టైటిల్ కలను స్వదేశంలో అయినా ఒడిసిపట్టాలనే ఒత్తిడి.. ఇలాంటి ఎన్నో ప్రతికూల పరిస్థితుల నడుమ ఈ టోర్నీ ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సగర్వంగా ఐసీసీ కప్పు కలను నెరవేర్చుకుని సరికొత్త చరిత్ర స ృష్టించింది. లీగ్ దశలో సో సో గానే ఉన్న భారత ప్రదర్శన.. సెమీస్‌కు చేరాక శిఖర స్థాయిని చేరుకుంది. ప్రపంచకప్ విజయం భారత మహిళా క్రికెట్ రూపురేఖలను సమూలంగా మార్చివేసిందని చెప్పడంలో వీసమెత్తు సందేహం అక్కర్లేదు. ఈ ఏడాది అండర్–19 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్‌ను భారత్ రిటైన్ చేసుకుంది. పురుషుల క్రికెట్‌లో మాత్రం ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను డ్రా చేసుకున్నా స్వదేశంలోనే దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులను కోల్పోయి అవమానకర ఓటమిని మూటగట్టుకుంది. గురి తప్పలేదుఈ ఏడాది భారత క్రీడారంగంలో అత్యధిక పతకాలు సాధించిన క్రీడల్లో ఒకటి షూటింగ్. మను భాకర్ వంటి స్టార్ షూటర్లకు ఈ ఏడాది కలిసిరాకపోయినా సురుచి సింగ్, సిమ్రన్‌ప్రీత్ కౌర్, సామ్రాట్ రాణా వంటి యువ షూటర్లు మాత్రం అదరగొట్టారు. ఏడాది పొడుగునా ఈ త్రయం నిలకడగా పతకాలు సాధించింది. బ్యూనస్ ఎయిర్స్‌లో మొదలైన ప్రపంచకప్ ఆరంభ సీజన్ నుంచి మొన్నటి దోహాలో ముగిసిన సీజన్ ఎండింగ్ ఫైనల్స్ దాకా పతకాలు కొల్లగొట్టారు. 19 ఏండ్ల జజ్జర్ అమ్మాయి సురుచి అయితే మిగిలిన షూటర్ల కంటే మెరుగ్గా రాణించి లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో పతకాన్ని తీసుకొచ్చే అథ్లెట్ల రేసులో నిలిచింది. హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్ కూడా కీలక టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేసింది. దివ్యమైన విజయంగత కొన్నేండ్లుగా నిలకడగా ఎదుగుతున్న భారత చదరంగం.. ఈ ఏడాది కొత్త ఎత్తులకు చేరింది. 2024లో గుకేశ్ వరల్డ్ చాంపియన్‌గా నిలువగా 2025లో దివ్య దేశ్‌ముఖ్ ఫిడే ఉమెన్స్ వరల్డ్ కప్‌ను సొంతం చేసుకుని ఈ టోర్నీ గెలిచిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. ఇందుకు సంబంధించిన ఫైనల్‌లో దివ్య ప్రత్యర్థి కోనేరు హంపియే కావడం మరో విశేషం. ఒక్క విజయంతో వరల్డ్ కప్ సొంతం చేసుకోవడమే గాక 19 ఏండ్ల ఈ నాగ్‌పూర్ అమ్మాయి.. గ్రాండ్‌మాస్టర్ హెూదాతో పాటు 2026 క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించింది. ఈ ఏడాది భారత్.. గోవాలో చెస్ వరల్డ్ కప్‌ను విజయవంతంగా నిర్వహించింది. నిరుడు వరుస విజయాలతో సత్తాచాటిన గుకేశ్ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా ప్రజానంద, అర్జున్ ఇరిగేసి కీలక టోర్నీల్లో నిలకడగా ఆడారు. బ్యాడ్మింటన్‌లో కొత్త రక్తందశాబ్దాలుగా భారత బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ భారాన్ని మోస్తున్న డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు కెరీర్ చరమాంకంలో ఉంది. సైనా నెహ్వాల్ కూడా ఆట నుంచి తప్పుకుంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత సింధు వరుస వైఫల్యాలతో చతికిలపడుతున్న వేళ.. ఉమెన్స్ సింగిల్స్‌లో వీరి తర్వాత ఎవరా? అన్న ప్రశ్నకు తామున్నామని భరోసా ఇస్తున్నారు ఇద్దరు యువ షట్లర్లు. వారే ఉన్నతి హుడా, తన్వి శర్మ. జూనియర్ స్థాయిలో అదరగొడుతున్న ఈ ఇద్దరూ 2025లో చెప్పుకోదగ్గ విజయాలు సాధించి మహిళల విభాగంలో కొత్త ఆశలు రేపుతున్నారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన చైనా ఓపెన్‌లో ఉన్నతి.. సింధును ఓడించి సంచలనం స ృష్టించింది. ఆమె ప్రస్తుతం టాప్–15 ర్యాంకుకు చేరడం గమనార్హం. అక్టోబర్‌లో అసోం వేదికగా జరిగిన బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో తన్వి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రజతం గెలిచింది. శీతల్ సంచలనంఆర్చరీలోనూ ఈ ఏడాది భారత్ చెప్పుకోదగ్గ ప్రదర్శనలే చేసింది. ఈ క్రీడలో ఎవరూ ఊహించని విధంగా రెండు చేతులు లేకున్నా ప్రపంచ వేదికలపై సత్తాచాటి అందరినోట శెభాష్ అనిపించుకుంది మాత్రం శీతల్ దేవి. 18 ఏండ్ల శీతల్.. పారాలింపిక్స్‌లో కాంస్యం సాధించడమే గాక గ్వాంగ్జు (దక్షిణ కొరియా)లో జరిగిన వరల్డ్ చాంపియన్ పారా ఆర్చరీ ఫైనల్‌లో ఒజ్నూర్ గిర్డి (టర్కీ)కి షాకిచ్చింది. ఇదే టోర్నీ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం గెలిచింది. అంతేగాక వైకల్యపు అడ్డుగోడల్ని బద్దలుకొడుతూ అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే ఆర్చర్లు పాల్గొనే టోర్నీలోనూ ఆడి తన ఆత్మవిశ్వాసాన్ని చాటుకుంది. ఇక మిగిలిన ఆర్చర్ల విషయానికొస్తే కాంపౌండ్ విభాగంలో జ్యోతి సురేఖ వెన్నం, అభిషేక్ వర్మ, రిషభ్ యాదవ్ స్థాయికి తగ్గ ప్రదర్శనలు చేశారు. ఫలితంగా ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో భారత్ ఏకంగా 10 పతకాలు సాధించి ఈ టోర్నీలో దక్షిణ కొరియా ఆధిపత్యానికి గండికొట్టింది.

# అతి తక్కువ టైమ్‌లో రూ.17 లక్షలు మీ చేతికి రావాలంటే ఇదే బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్




పోస్ట్ ఆఫీస్ పథకం సురక్షితమైన, ప్రభుత్వ హామీ గల పెట్టుబడి. తక్కువ మొత్తంతో ప్రారంభించి, మంచి రాబడిని పొందవచ్చు. రోజుకు రూ.333 పొదుపుతో 10 ఏళ్లలో రూ.17 లక్షల వరకు కూడబెట్టవచ్చు. ఇది స్థిరమైన వడ్డీ రేటుతో (6.70 శాతం) సాధారణ పౌరులకు అనువైన పొదుపు మార్గం. ప్రతి ఒక్కరూ సురక్షితమైన భవిష్యత్తును కోరుకుంటున్నారు. రిస్క్ లేకుండా పెట్టుబడి పెట్టి మంచి రాబడి రావాలని ఆశిస్తారు. మీరు కూడా అలాంటి ప్లాన్స్‌లో ఉంటే పోస్ట్ ఆఫీస్ పథకాలు బెస్ట్ ఆప్షన్ కావొచ్చు. ఇవి ప్రభుత్వ హామీతో కూడినవి, స్థిర రాబడిని అందిస్తాయి. అటువంటి ప్రసిద్ధ పథకం పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. పోస్ట్ ఆఫీస్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు చాలా తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. సగటు వ్యక్తి బడ్జెట్‌ను ద ృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ఈ పథకం, రోజువారీ పొదుపు ద్వారా క్రమంగా గణనీయమైన కార్పస్‌ను నిర్మించాలనుకునే వారికి అనువైనది. పెట్టుబడులు ప్రస్తుతం త్రైమాసికానికి ఒకసారి 6.70 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ సురక్షితమైన భవిష్యత్తును కోరుకుంటున్నారు. రిస్క్ లేకుండా పెట్టుబడి పెట్టి మంచి రాబడి రావాలని ఆశిస్తారు. మీరు కూడా అలాంటి ప్లాన్స్‌లో ఉంటే పోస్ట్ ఆఫీస్ పథకాలు బెస్ట్ ఆప్షన్ కావొచ్చు. ఇవి ప్రభుత్వ హామీతో కూడినవి, స్థిర రాబడిని అందిస్తాయి. అటువంటి ప్రసిద్ధ పథకం పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ () పథకం గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. పోస్ట్ ఆఫీస్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు చాలా తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. సగటు వ్యక్తి బడ్జెట్‌ను ద ృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ఈ పథకం, రోజువారీ పొదుపు ద్వారా క్రమంగా గణనీయమైన కార్పస్‌ను నిర్మించాలనుకునే వారికి అనువైనది. పెట్టుబడులు ప్రస్తుతం త్రైమాసికానికి ఒకసారి 6.70 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఖాతాను ఎవరు తెరవొచ్చు?.. ఈ పథకం దాదాపు ప్రతి భారతీయ పౌరుడికి అందుబాటులో ఉంది. ఉద్యోగి అయినా, వ్యాపారవేత్త అయినా, విద్యార్థి అయినా, ఎవరైనా ఖాతాను తెరవవచ్చు. 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరుతో కూడా తెరవవచ్చు. ఖాతాలను పోస్టాఫీసులో లేదా ఆన్‌లైన్‌లో తెరవవచ్చు. 18 ఏళ్లు నిండిన తర్వాత అప్డేట్ అవసరం. ఖాతాను ఎవరు తెరవొచ్చు?.. ఈ పథకం దాదాపు ప్రతి భారతీయ పౌరుడికి అందుబాటులో ఉంది. ఉద్యోగి అయినా, వ్యాపారవేత్త అయినా, విద్యార్థి అయినా, ఎవరైనా ఖాతాను తెరవవచ్చు. 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరుతో కూడా తెరవవచ్చు. ఖాతాలను పోస్టాఫీసులో లేదా ఆన్‌లైన్‌లో తెరవవచ్చు. 18 ఏళ్లు నిండిన తర్వాత అప్డేట్ అవసరం. మెచ్యూరిటీ పిరియడ్ పెంచుకోవచ్చా?.. పోస్ట్ ఆఫీస్ అసలు కాలపరిమితి 5 సంవత్సరాలు. అయితే మెచ్యూరిటీ తర్వాత దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మీరు మొత్తం 10 సంవత్సరాలు ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం కొనసాగించవచ్చు. మూడు సంవత్సరాల తర్వాత, అవసరమైతే ఖాతాను మూసివేసే అవకాశం కూడా మీకు ఉంది. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో నామినీ నిధులను క్లెయిమ్ చేసుకోవచ్చు, కావాలనుకుంటేని కొనసాగించవచ్చు. మెచ్యూరిటీ పిరియడ్ పెంచుకోవచ్చా?.. పోస్ట్ ఆఫీస్ అసలు కాలపరిమితి 5 సంవత్సరాలు. అయితే మెచ్యూరిటీ తర్వాత దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మీరు మొత్తం 10 సంవత్సరాలు ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం కొనసాగించవచ్చు. మూడు సంవత్సరాల తర్వాత, అవసరమైతే ఖాతాను మూసివేసే అవకాశం కూడా మీకు ఉంది. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో నామినీ నిధులను క్లెయిమ్ చేసుకోవచ్చు, కావాలనుకుంటే %=ఞ%ని కొనసాగించవచ్చు. రోజుకు రూ.333 ఆదాతో రూ.17 లక్షలు.. ఇప్పుడు అసలు లెక్క గురించి మాట్లాడుకుందాం. మీరు రోజుకు దాదాపు రూ. 333 ఆదా చేస్తే, మీకు నెలకు దాదాపు రూ. 10,000 పెట్టుబడి ఉంటుంది. మీ మొత్తం డిపాజిట్ 5 సంవత్సరాలలో దాదాపు రూ. 6 లక్షలకు చేరుకుంటుంది. ఈ కాలంలో మీరు దాదాపు రూ. 1.13 లక్షల వడ్డీని సంపాదించవచ్చు. రోజుకు రూ.333 ఆదాతో రూ.17 లక్షలు.. ఇప్పుడు అసలు లెక్క గురించి మాట్లాడుకుందాం. మీరు రోజుకు దాదాపు రూ. 333 ఆదా చేస్తే, మీకు నెలకు దాదాపు రూ. 10,000 పెట్టుబడి ఉంటుంది. మీ మొత్తం డిపాజిట్ 5 సంవత్సరాలలో దాదాపు రూ. 6 లక్షలకు చేరుకుంటుంది. ఈ కాలంలో మీరు దాదాపు రూ. 1.13 లక్షల వడ్డీని సంపాదించవచ్చు. మీరు మీ ని మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే, మొత్తం పెట్టుబడి వ్యవధి 10 సంవత్సరాలు అవుతుంది. అప్పటికి మీ మొత్తం డిపాజిట్ సుమారు రూ.12 లక్షలకు చేరుకుంటుంది. వడ్డీ సుమారు రూ.5.08 లక్షలకు పెరుగుతుంది. అంటే మీరు పరిపక్వత సమయంలో సుమారు రూ.17.08 లక్షల కార్పస్ పొందవచ్చు. తక్కువ పెట్టుబడి ఉన్నవారికి కూడా ఈ పథకం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు నెలకు రూ.5,000 %=ఞ% 10 సంవత్సరాలలో సుమారు రూ.8.5 లక్షల రాబడిని ఇస్తుంది. మీరు మీ మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే, మొత్తం పెట్టుబడి వ్యవధి 10 సంవత్సరాలు అవుతుంది. అప్పటికి మీ మొత్తం డిపాజిట్ సుమారు రూ.12 లక్షలకు చేరుకుంటుంది. వడ్డీ సుమారు రూ.5.08 లక్షలకు పెరుగుతుంది. అంటే మీరు పరిపక్వత సమయంలో సుమారు రూ.17.08 లక్షల కార్పస్ పొందవచ్చు. తక్కువ పెట్టుబడి ఉన్నవారికి కూడా ఈ పథకం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు నెలకు రూ.5,000 10 సంవత్సరాలలో సుమారు రూ.8.5 లక్షల రాబడిని ఇస్తుంది.

# విరాట్ విశ్వరూపం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ



సుమారు 15 ఏళ్ల తర్వాత విజయ్ హజారే ట్రోఫీలోకి అడుగుపెట్టిన టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ, దేశవాళీ క్రికెట్‌లో పరుగుల సునామీ స ృష్టిస్తున్నాడు. మొదటి మ్యాచ్‌లోనే అదుతేమైన సెంచరీతో పలకరించిన కోహ్లీ, రెండో మ్యాచ్‌లోనే అంతకు మించిన జోరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపిస్తూ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి స్టేడియాన్ని హెూరెత్తించాడు. వన్డే ఫార్మాట్ మ్యాచ్‌లో టీ20 రేంజ్ బ్యాటింగ్‌తో విరాట్ విరుచుకుపడటం ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా శుక్రవారం గుజరాత్‌తో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఢిల్లీ తరపున కోహ్లీ ఈ విధ్వంసం స ృష్టించాడు. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు, రెండో ఓవర్‌లోనే తొలి వికెట్ కోల్పోయింది. దీంతో విరాట్ కోహ్లీకి బ్యాటింగ్ చేయడానికి ఎంతో సమయం దొరికింది. క్రీజులోకి రాగానే ఫోర్‌తో తన ఇన్నింగ్స్ మొదలుపెట్టిన విరాట్, ఆ తర్వాత అసలు గ్యాప్ ఇవ్వలేదు. ఒకవైపు తోటి బ్యాటర్ అర్పిత్ రాణా పరుగులు తీయడానికి కష్టపడుతుంటే, మరోవైపు కోహ్లీ మాత్రం కేవలం బౌండరీలతోనే స్కోర్ బోర్డును ఉరికించాడు. ఈ ఇన్నింగ్స్‌లో విరాట్ చేసిన మ్యాజిక్ ఏంటంటే.. తను చేసిన మొదటి 53 పరుగులలో ఏకంగా 50 పరుగులు కేవలం బౌండరీల (11 ఫోర్లు, 1 సిక్స్) ద్వారానే వచ్చాయి. అంటే పరుగుల కోసం విరాట్ పెద్దగా కష్టపడకుండానే బంతులను సరిహద్దులు దాటించాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న విరాట్, తన లిస్ట్–ఏ కెరీర్‌లో 85వ ఫిఫ్టీని ఖాతాలో వేసుకున్నాడు. గత మ్యాచ్‌లో 101 బంతుల్లో 131 పరుగులు చేసిన కోహ్లీ, అదే దూకుడును ఈ మలుస్తాడనుకున్న తరుణంలో విరాట్ అవుట్ అయ్యాడు. మొత్తం 58 బంతుల్లో 77 పరుగులు చేసిన కోహ్లీ, లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ విశాల్ జైస్వాల్ బౌలింగ్‌లో స్టంప్ అవుట్ అయి వెనుదిరిగాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. సెంచరీ మిస్ అయినప్పటికీ, విరాట్ ఆడిన తీరు చూస్తుంటే ఆయన ఫుల్ ఫామ్‌లో ఉన్నాడని, రాబోయే సిరీస్‌ల కోసం సిద్ధంగా ఉన్నాడని స్పష్టమవుతోంది. రోహిత్ శర్మ రెండో మ్యాచ్‌లో డకౌట్ అవ్వగా, కోహ్లీ మాత్రం తన జోరును కొనసాగించి అభిమానులను ఖుషీ చేశాడు.

# ఇవాళ ఒక్కరోజే రూ.9 వేలు



బంగారం ధరలు శుక్రవారం భారీగా పెరిగాయి. తులం బంగారంపై రూ.800 మేర పెరగ్గా.. వెండి ధర రూ.9 వేల వరకు పెరిగింది. బంగారం ధర లక్షన్నర మార్క్‌కు చేరువలో ఉంది. త్వరలోనే లక్షన్నర మార్క్‌కు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇవాళ వివిధ ప్రాంతాల్లో ధరలు ఇలా ఉన్నాయి. బంగారం, వెండి ధరలు మరోసారి రికార్డ్ దిశగా దూసుకెళ్తున్నాయి. మరోసారి లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది గోల్డ్. ఈ మార్క్‌కు గోల్డ్ రేటు చేసుకోవడం ఈ వారంలో ఇది రెండోసారి. ఈ వారం ప్రారంభం నుంచే బంగారం ధరలు రికార్డ్ స్థాయిలో పెరుగుతూ వస్తోన్నాయి. వేలకు వేలు పెరుగుతూ వస్తుండటంతో కొనుగోలుదారులకు భారంగా మారింది. అసలు పండుగ సీజన్ కావడంతో ఈ ధరల పెరుగులతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు వెనకడుగు వేస్తున్నారు. బంగారం, వెండి ధరలు మరోసారి రికార్డ్ దిశగా దూసుకెళ్తున్నాయి. మరోసారి లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది గోల్డ్. ఈ మార్క్‌కు గోల్డ్ రేటు చేసుకోవడం ఈ వారంలో ఇది రెండోసారి. ఈ వారం ప్రారంభం నుంచే బంగారం ధరలు రికార్డ్ స్థాయిలో పెరుగుతూ వస్తోన్నాయి. వేలకు వేలు పెరుగుతూ వస్తుండటంతో కొనుగోలుదారులకు భారంగా మారింది. అసలు పండుగ సీజన్ కావడంతో ఈ ధరల పెరుగులతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు వెనకడుగు వేస్తున్నారు. శుక్రవారం ఏకంగా తులం బంగారంపై రూ.770 పెరిగింది. హైదరాబాద్‌లో నేడు 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,40,020కి చేరుకోగా.. నిన్న ఈ ధర రూ.1,39,251 వద్ద స్థిరపడింది. గురువారంతో పోలిస్తే శుక్రవారానికి రూ.770 పెరిగినందని చెప్పవచ్చు. ఇక 22 క్యారెట్ల బంగారంపై రూ.700 పెరిగింది. ఇవాళ 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,28,350గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,27,650 వద్ద స్థిరపడింది. శుక్రవారం ఏకంగా తులం బంగారంపై రూ.770 పెరిగింది. హైదరాబాద్‌లో నేడు 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,40,020కి చేరుకోగా.. నిన్న ఈ ధర రూ.1,39,251 వద్ద స్థిరపడింది. గురువారంతో పోలిస్తే శుక్రవారానికి రూ.770 పెరిగినందని చెప్పవచ్చు. ఇక 22 క్యారెట్ల రూ.700 పెరిగింది. ఇవాళ 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,28,350గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,27,650 వద్ద స్థిరపడింది.

# పతంగ్ మూవీ రివ్యూ



నటీనటులు: వంశీ పూజిత్, ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, విష్ణు ఓయ్, ఎస్పీబీ చరణ్, అను హాసన్, వడ్లమాని శ్రీనివాస్ తదితరులు.
సంగీతం: జోస్ జిమ్మీ
సినిమాటోగ్రఫీ: శక్తి అరవింద్
దర్శకత్వం: ప్రణీత్ ప్రతిపాటి
నిర్మాతలు: విజయశేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ రెడ్డి, నాని బండ్రెడ్డి

సంక్రాంతి పండుగ అంటేనే గాలిపటాలు, పందెం, సందడి. ఈ కల్చర్‌ని, స్నేహాన్ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రమే పతంగ్. కొత్త నటీనటులతో, సికింద్రాబాద్ బస్తీ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ఎలా ఉందో చూద్దాం.కథ:అరుణ్ (ప్రణవ్ కౌశిక్), విస్కీ (వంశీ పూజిత్) చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరి ప్రపంచం చాలా సరదాగా సాగిపోతుం టుంది. అయితే వీరి జీవితాల్లోకి ఐశ్వర్య (ప్రీతి పగడాల) ఎంట్రీ ఇస్తుంది. ఐశ్వర్య రాకతో ఈ ముగ్గురి మధ్య సమీకరణాలు ఎలా మారాయి..? స్నేహం, ప్రేమ మధ్య ఏర్పడిన ఘర్షణలో పతంగ్ పోటీ ఎందుకు కీలకంగా మారింది..? చివరికి ఐశ్వర్య మనసును ఎవరు గెలుచుకున్నారు..? వీళ్ళ మధ్యలోకి గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఎందుకు వచ్చాడు అనేది అసలు కథ..

దర్శకుడు ప్రణీత్ ప్రతిపాటి ఒక సింపుల్ పాయింట్‌ని తీసుకుని, దానికి ఎమోషన్ స్పోర్టివ్ స్పిరిట్‌ని జోడించి తీసిన విధానం బాగుంది. కథలో పెద్దగా ట్విస్టులు లేకపోయినా.. ఫ్రెండ్‌షిప్ మూమెంట్స్, హైదరాబాద్ కల్చర్‌ని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. అరుణ్, విస్కీల మధ్య స్నేహం, వారి అల్లరి, లవ్ ట్రాక్‌తో సరదాగా సాగిపోతుంది. కాకపోతే వాళ్ళ చైల్డ్ హుడ్ సీన్స్ అంత లెంత్ అవసరం లేదు అనిపించింది. సెకండాఫ్ లోనే అసలు కథ మొదలవుతుంది. గాలిపటాల పోటీ, అందులో ఉండే ఎమోషన్స్ సినిమాకి ప్రధాన బలం. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్స్ సరదాగా ఉన్నాయి. అయితే కథనం అక్కడక్కడా కాస్త నెమ్మదించినట్లు అనిపిస్తుంది. కొన్ని సన్నివేశాలు సాగదీసినట్లు ఉండటం, తర్వాత ఏం జరుగుతుందో ముందే ఊహించేలా ఉండటం కాస్త మైనస్. టాలీవుడ్ లో ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ ఇప్పటి వరకు చాలా వచ్చాయి.. ఒక అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు ప్రేమించే కథలు మనకు కొత్త కాదు.. కానీ ఒక అమ్మాయి ఒకే సమయంలో ఇద్దరితో ప్రేమలో పడడం అనేది మాత్రం అప్పుడప్పుడు జరుగుతూ ఉంటుంది. నాటి ప్రేమదేశం.. నిన్నటి బేబీ అలాంటి కథలే.. కాకపోతే అందులో కథ చాలా ఎమోషనల్ గా ఉంటుంది. అదే కథను లైటర్ నోట్ లో తీస్తే అదే పతంగ్. హైదరాబాద్ బేస్ కథ కాబట్టి పతంగ్ రేస్ ఎంచుకున్నాడు దర్శకుడు. చివరి 40 నిమిషాల పై నుంచి ఇన్ స్పైర్ అయ్యారు.నటీనటులు:ప్రణవ్ కౌశిక్ లవర్ బాయ్ పాత్రలో ఒదిగిపోయాడు. ఎమోషనల్ సీన్స్‌లో చాలా పరిణితి చూపించాడు. వంశీ పూజిత్ తన పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. ఇంటెన్సిటీని బాగా పండించాడు. ప్రీతి పగడాల స్క్రీన్ మీద అందంగా కనిపించడమే కాకుండా, తన నటనతో ఆకట్టుకుంది. విష్ణు ఓయ్ తనదైన కామెడీ టైమింగ్‌తో నవ్వించగా, ఎస్పీబీ చరణ్, అను హాసన్ తమ పాత్రలతో మెప్పించారు.టెక్నికల్ టీంఈ సినిమాకి మేజర్ ప్లస్ పాయింట్ మ్యూజిక్. పాటలు బాగున్నాయి. సినిమాటోగ్రఫీ కూడా చాలా బాగుంది. శక్తి అరవింద్ కెమెరా పనితనం సూపర్. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త జాగ్రత్త తీసుకుని ఉంటే సినిమా ఇంకా క్రిస్ప్‌గా ఉండేది. రన్ టైమ్ 2 గంటల 42 నిమిషాలు కాస్త ఎక్కువైన ఫీలింగ్ కలుగుతుంది. దర్శకుడు ప్రణీత్ తెలిసిన కథనే కొత్తగా ట్రై చేశాడు.

## కావ్య పాప సైలెంట్ అయ్యిందా ఆఫర్స్ రావడం లేదా



చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు సినిమాల్లో ఇప్పుడు హీరోలు, హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి ఆతర్వాత హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో కావ్య కళ్యాణ్ రామ్ ఒకరు. ఈ అమ్మడు చాలా మంది అభిమాన హీరోయిన్. చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య కళ్యాణ్ రామ్. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది కావ్య కళ్యాణ్ రామ్. చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య కళ్యాణ్ రామ్. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది కావ్య కళ్యాణ్ రామ్. మసూద సినిమాలో ఆమె రోల్ పెద్దగా ఉండదు. ఆతర్వాత బలగం సినిమాతో ఒక్కసారిగా ఆమె పేరు మారుమ్రోగింది. బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో కావ్య చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆతర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది. మసూద సినిమాలో ఆమె రోల్ పెద్దగా ఉండదు. ఆతర్వాత బలగం సినిమాతో ఒక్కసారిగా ఆమె పేరు మారుమ్రోగింది. బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో కావ్య చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆతర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది. శ్రీ సింహ నటించిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. అసలు ఆ సినిమా వచ్చి పోయింది కూడా చాలా మందికి తెలియదు. ఆ సినిమా తర్వాత కావ్య సైలెంట్ అయ్యింది. ఆఫర్స్ రావడం లేదో లేక ఆమే సినిమాలు కావాలని గ్యాప్ ఇచ్చిందో తెలియదు కానీ సినిమాలకు దూరంగా ఉంటుంది. శ్రీ సింహ నటించిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. అసలు ఆ సినిమా వచ్చి పోయింది కూడా చాలా మందికి తెలియదు. ఆ సినిమా తర్వాత కావ్య సైలెంట్ అయ్యింది. ఆఫర్స్ రావడం లేదో లేక ఆమే సినిమాలు కావాలని గ్యాప్ ఇచ్చిందో తెలియదు కానీ సినిమాలకు దూరంగా ఉంటుంది. సినిమాలకు దూరంగా ఉంటున్న సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాల యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలై ఇప్పుడు వైరల్ గా మారాయి. సినిమాలకు దూరంగా ఉంటున్న సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాల యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలై ఇప్పుడు వైరల్ గా మారాయి.

## టాలీవుడ్ సినిమా తారల క్రిస్మస్ సెలబ్రేషన్స్



ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ పర్వదినాన్ని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. అనంతరం తమ వేడుకలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.మంచు వారింట్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంచు విష్? ఫ్యామిలీతో కలిసి తన దుబాయ్ ఇంట్లో ఈ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. విష్? భార్య వెరోనికా ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మంచు వారింట్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంచు విష్? ఫ్యామిలీతో కలిసి తన దుబాయ్ ఇంట్లో ఈ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. విష్? భార్య వెరోనికా ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోవైపు తమిళ సీనియర్ నటుడు శరత్ కుమార్ తన ఇంట్లో క్రిస్మస్ లంచ్ పార్టీ ఇచ్చాడు. ఈ వేడుకకు శివకార్తికేయన్, త్రిష, ఖుష్బూ, రమ్యకృష?, శోభన, జయసుధ తదితర ప్రముఖులు హాజరయ్యారు.మరోవైపు తమిళ సీనియర్ నటుడు శరత్ కుమార్ తన ఇంట్లో క్రిస్మస్ లంచ్ పార్టీ ఇచ్చాడు. ఈ వేడుకకు శివకార్తికేయన్, త్రిష, ఖుష్బూ, రమ్యకృష?, శోభన, జయసుధ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఇక మిల్కీబ్యూటీ తమన్నా.. ముంబైలోని తన ఇంట్లో క్రిస్మస్‌ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా రెడ్ కలర్ డ్రస్‌లో తమన్నా లుక్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంది.ఇక మిల్కీబ్యూటీ తమన్నా.. ముంబైలోని తన ఇంట్లో క్రిస్మస్‌ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా రెడ్ కలర్ డ్రస్‌లో తమన్నా లుక్ నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంది.క్రిస్మస్ సందర్భంగా హీరోయిన్ కృతిశెట్టి షార్ట్ డ్రెస్ లోనూ ఎంతో క్యూట్ గా కనిపించింది. తన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయిందీ ముద్దుగుమ్మ.

## ఆ చిన్న సినిమా కోసం రంగంలోకి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్




టాలీవుడ్‌లో ఒక స్టార్ హీరో మద్దతు ఉందంటే ఆ సినిమా రేంజ్ ఒక్కసారిగా మారిపోతుంది. ముఖ్యంగా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆ మాస్ హీరో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే, ఆ కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండే ఉంటుంది. వరుస పెట్టి భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెడుతున్న ఆ స్టార్ నటుడు, తాజాగా ఒక చిన్న సినిమాను భుజాన వేసుకున్నారు. తన బిజీ షెడ్యూల్ నుంచి సమయం కేటాయించి ఆ చిత్రానికి సంబంధించిన ఒక కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు. కేవలం స్టార్ సినిమాలే కాదు, కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను కూడా ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారు. ఇంతకీ ఆ స్టార్? హీరో ఎవరు? ఆయన సపోర్ట్ చేస్తున్న ఆ క్రేజీ మూవీ ఏంటి?సినిమా రంగంలో ఎంతటి వారికైనా సరే ఒక మంచి కథ కనిపిస్తే దానిని అప్రిషియేట్ చేయకుండా ఉండలేరు. సదరు స్టార్ హీరో కూడా సరిగ్గా ఇదే చేశారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో ఎమోషనల్‌గా 'ఛాంపియన్' చిత్రానికి తన వంతుగా ఏదైనా చేయాలని నిర?యించుకున్నారు. ఈ సినిమా వెనుక ఆ స్టార్ హీరోకు అత్యంత సన్నిహితులు ఉన్నారని సమాచారం. అందుకే తన మిత్రుల కోరిక మేరకు ఆయన ఈ సినిమా ప్రమోషన్లలో పాలుపంచుకున్నారు. కష్టపడి పని చేసే కొత్త తరాన్ని ప్రోత్సహించడం ఆ హీరోకు మొదటి నుంచి ఉన్న అలవాటు.తన సహకారంతో ఒక చిన్న సినిమాకు పెద్ద గుర్తింపు తీసుకొచ్చిన ఆ స్టార్ హీరో మరెవరో కాదు.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్! టాలీవుడ్? సీనియర్? హీరో శ్రీకాంత్? తనయుడు రోషన్? మేక హీరోగా వచ్చిన ఛాంపియన్? సినిమాకు ఎన్టీఆర్? తన మద్దతు ప్రకటించారు. "నా స్టూడెంట్ నంబర్ 1 నుంచి ఇప్పుడు వస్తున్న ఛాంపియన్ సినిమా వరకు.. స్వప్న సినిమా కొత్త గొంతుకలను ప్రోత్సహిస్తూనే ఉంది. వాళ్ళు చేసే ప్రతి సినిమా వెనుక సినిమాపై వారికున్న అమితమైన ప్రేమ కనిపిస్తూనే ఉంటుంది. స్వప్న దత్ నాకు ఎప్పుడూ అండగా ఉంటుంది.నేను కూడా స్వప్న టీమ్‌కు ఎప్పుడూ సపోర్ట్‌గా ఉంటూనే ఉంటాను. రోషన్, అనస్వర రాజన్, ప్రదీప్ అద్వైతంకు ఆల్ ది బెస్ట్. 2025 ముగింపులో ఒక మెమరబుల్ హిట్ గా ఈ సినిమా నిలువాలని ఆశిస్తున్నట్లు" ఎన్టీఆర్? సోషల్? మీడియా వేదికగా పోస్ట్ చేశారు. దీంతో ఆయన చేసిన ఈ పోస్ట్ కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఛాంపియన్? సినిమా డిసెంబర్? 25న క్రిస్మస్? సందర్భంగా రిలీజ్? అయ్యి పాజిటివ్? రెస్పాన్స్? దక్కించుకుంటోంది.ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం ఆయన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది

## కోలీవుడ్‌లోకి కుర్ర భామ వరుస ఆఫర్స్‌తో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి



ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది . ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది . ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది ఈ అందాల భామ. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ రాణిస్తుంది ఈ క్రేజీ హీరోయిన్. ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది ఈ అందాల భామ. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ రాణిస్తుంది ఈ క్రేజీ హీరోయిన్. ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఏ సినిమాచూసినా.. ఆ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా నటిస్తుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ చిన్నది ఇప్పుడు తమిళ్ లోనూ అవకాశాలు అనుకుంటుంది. త్వరలోనే తన తమిళ్ డెబ్యూ సినిమాలో నటించనుంది. ఏ సినిమాచూసినా.. ఆ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా నటిస్తుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ చిన్నది ఇప్పుడు తమిళ్ లోనూ అవకాశాలు అనుకుంటుంది. త్వరలోనే తన తమిళ్ డెబ్యూ సినిమాలో నటించనుంది. గత సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న మీనాక్షి చౌదరి.. ఇప్పుడు మరోసారి సంక్రాంతికి రాబోతుంది. ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న అనగనగ ఓ రాజు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది మీనాక్షి చౌదరి. గత సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్న మీనాక్షి చౌదరి.. ఇప్పుడు మరోసారి సంక్రాంతికి రాబోతుంది. ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్న అనగనగ ఓ రాజు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది మీనాక్షి చౌదరి. ఇక ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ఓ పాన్ ఇండియా సినిమాలోనూ నటిస్తుందని తెలుస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి చౌదరి.. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు వైరల్ గా మారాయి. ఇక ఈ ముద్దుగుమ్మ త్వరలోనే ఓ పాన్ ఇండియా సినిమాలోనూ నటిస్తుందని తెలుస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి చౌదరి.. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు వైరల్ గా మారాయి.

## రివ్యూలు చూసి గుడ్డిగా వెళ్లకుండా ఉండటానికి పిచ్చోళ్లు కాదు



ఇటీవలే థియేటర్స్ లోకి ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది ఈషా. హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు మంచి టాక్ వస్తుంది. కాగా ఈ సినిమా పై నెగిటివ్ రివ్యూస్ రావడం పై నిర్మాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పెయిడ్ మాఫియా ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు నిర్మాత వంశీ నందిపాటి. బుక్ మై షో పేరుతో మాఫియా జరుగుతుందని ఆయన అన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. కావాలనే రేటింగ్‌లు తగ్గిస్తున్నారు.. నెగిటివ్ మాఫియా ఎక్కువైపోయింది. మా మీద నెగిటివ్ చేస్తుంటే కూడా చూస్తూ కూర్చోము అనేది మీకు తెలియాలి.. జనాలు పిచ్చోళ్లు కాదు.. రివ్యూలు చూసి గుడ్డిగా నమ్మేసి పోకుండా ఉండటానికి.. యుఎస్‌లో ఉండే ఓ మనిషి సినిమా చూడకుండానే రివ్యూలు ఇస్తున్నాడు.. ఎక్కడ చూసారు మీరు అని అడిగితే ఇండియాలో చూసాను అన్నాడు.. అదెక్కడ అంటే కాదు ఇండస్ట్రీలో ఉన్నవాళ్లు చూసి చెప్పారంటున్నాడు అని నిర్మాత వంశీ నందిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే దర్శకుడు శ్రీనివాస్ మన్నె మాట్లాడుతూ.. మనం ఉన్నది అడవిలో కాదు.. సమాజంలో ఉన్నాం. ఒకరు బతికితే మనం కూడా బతకాలి. అడవిలో అయితే చంపి బతుకుతాయి. కానీ ఇక్కడ మాత్రం అసహ్యకరమైన బూతులతో రివ్యూలు రాస్తున్నారు. మంచి రివ్యూలను మేం రెస్పెక్ట్ చేస్తున్నాం కానీ కావాలనే నెగిటివ్ క్యాంపైన్ చేస్తున్నారు. రాత్రికి బాగున్న సినిమా పొద్దున్నకే ఎలా బాగోకుండా పోతుంది. రెండు మూడు సినిమాలు వచ్చినా కూడా మంచిగా ఆడిన సందరాలేున్నాయి. ఒకర్ని ఒకరు ఎందుకు చంపుకోవాలని చూస్తున్నారు.. మరో సినిమాను చంపితే కానీ మిగిలిన సినిమాలు ఆడవా..?నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. చాలా కాంపిటీషన్‌లో సినిమాను రిలీజ్ చేసాను.. ఇదివరకు సోషల్ మీడియా లేనపుడు డిస్కషన్స్ ఉండేవి.. కానీ ఇప్పుడు ఆ ఛాన్స్ లేదు.. మేం ఎక్కడ బాధ పడుతున్నామంటే ప్రీమియర్స్ వేసాం.. 200 టికెట్లు బుక్ చేస్తారు.. అవి అవ్వగానే 1 రేటింగ్ వేస్తూ వెళ్తారు. 300 టికెట్లు కొడితే రేటింగ్ అలా తగ్గిపోతుంది. బుక్ మై షోలో 30 నుంచి 50 వేలు ఖర్చు పెడితే చాలు నెగిటివ్ క్యాంపైన్ అయిపోతుంది. కొన్నిసార్లు రైట్ సైడ్, రాంగ్ సైడ్ రివ్యూలు ఉంటాయి. కానీ బుక్ మై షోలో అలా కాదు.. కావాలని కొడుతూ ఉంటారు. ఈవెనింగ్ వరకు వెయిట్ చేస్తే సినిమాకు ఆటోమేటిక్‌గా రేటింగ్ పెరుగుతుంది.. దయచేసి వ్యాల్యూ లేని రేటింగ్‌కు విలువ ఇవ్వొద్దు. 300 టికెట్లు ఫేక్ చేస్తే.. మేం ఒరిజినల్‌గా 300 మంది చూసి రివ్యూ పెట్టేవరకు వెయిట్ చేయాలి. సినిమా బాగోకపోతే బుక్ మై షోలో టికెట్ ట్రెండ్స్ కనిపించదు. ఈ రోజు, రేపు కూడా మంచి బుకింగ్స్ ఉన్నాయి.. డీసెంట్‌గా వెళ్లే సినిమాను ఇటు తోస్తే ఇటెళ్తుంది.. అటు తోస్తే అటు వెళ్తుంది.. పెద్ద సినిమాను డిస్టర్బ్ చేయలేరు.. కానీ చిన్న సినిమాలకు అలా కాదు.. నెగిటివ్ చేసి సినిమాను చంపేయాలని చూస్తున్నారు. వేరే సినిమాలకు మేం వెళ్లం.. కానీ మా మీద జరుగుతున్నాయి నెగిటివ్ కాంపైనింగ్. ఈ రోజు సోషల్ మీడియా చాలా ఆర్గనైజ్డ్‌గా వెళ్తుంది.. దాని మీద రాయండి. బూతులు తిడుతూ రివ్యూలు రాస్తారా ఎవరైనా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794